


# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY









SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 174 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ బుధవారం 5 మార్చి 2025 పేజీలు : 12 వెల : 2/-


## రష్యాపై ఆంక్షలు ఎత్తివేతకు యోచన!



**పుతిన్‌తో దోస్తీకి గ్రీన్ సిగ్నల్?**
**ట్రంప్ సంచలన నిర్ణయం:**

**వాషింగ్టన్ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో సంచలనానికి తెరలేపబోతున్నారా?. అవుననే అంటున్నాయి అంతర్జాతీయ మీడియా కథనాలు. ఉక్రెయిన్-రష్యా యుద్ధం మొదలైనప్పటి నుండి రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు బహిరంగంగా మద్దతు తెలుపుతూ వస్తున్న ట్రంప్, ఇప్పుడు ఏకంగా రష్యాపై అమెరికా విధించిన మిగతా 2

## మనుషులా..? రోబోలా..?



**వారానికి 90 గంటల పనా?**

**బీహార్ :** ఇటీవల భారతదేశంలో ఉద్యోగులు వారానికి ఎక్కువ గంటలు పని చేయాలనే అంశంపై పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. ప్రముఖ పారిశ్రామిక వేత్తలు, కార్పొరేట్ నాయకులు ఈ దిశగా తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. అయితే, దీనిపై రాజకీయం రంగం నుంచి మొదటిసారి సమాజ్‌వాదీ పార్టీ చీఫ్, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ మిగతా 2

## మనసు మార్చుకున్న జీవీ రెడ్డి



**టీడీపీ కేడర్ నుంచి మద్దతు**

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** జీవీ రెడ్డి నెక్స్ట్ స్టెప్ ఏంటి. కూటమి ప్రభుత్వంలో ఫైబర్ నెట్ ఛైర్మన్ పదవికి రాజీనామా చేసిన జీవీ రెడ్డికి ఊహించని విధంగా టీడీపీ కేడర్ నుంచి మద్దతు లభించింది. ఆయన రాజీనామాను క్షణాల్లో ఆమోదించటం పార్టీ శ్రేణులకు నచ్చ లేదు. రాజీ నామా తరువాత తాజాగా బడ్జెట్ పైన జీవీ రెడ్డి తొలి సారి స్పందించారు. చంద్రబాబు మిగతా 2

### జనసేనలో
## దొరబాబు చేరిక

**వర్మకు కాక.. పవన్ వ్యూహం ఇదేనా?**



**పిఠాపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** రాజకీయాలు అంటే ఇంతే..? పైకి కనిపించని ఎత్తులు.. లోలోపల పొత్తులు.. అప్పటివరకు సాయం పొందినవారే తర్వాత చేయిస్తారు.. అందరూ ఇలానే ఉంటారని చెప్పలేం.. ఎక్కువమంది మిగతా 2

### మండలిలోనూ
## బీజేపీ గళం-బలం

**తెలంగాణ రాజకీయాల్లో మార్పు**



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్**
ఇదిగో మాదే అధికారం అంటే 2023 నాటి అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీజేపీ తెగ హడావుడి చేసింది. అప్పటికి ఉన్న పరిస్థితులను బట్టి చూస్తే మిగతా 2

### వైసీపీ పెద్దలపై
## టీడీపీ-బీజేపీల ఆపరేషన్



**ఏపీ రాజకీయాల్లో కీలక సమీకరణాలు**

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీ రాజకీయాల్లో కీలక సమీకరణాలు చోటు చేసుకుంటున్నాయి. కూటమి ప్రభుత్వం 2025 -26 బడ్జెట్ ను భారీ అంచనాలతో ప్రవేశ పెట్టింది. ఆర్ధికంగా సమస్యలు వెంటాడుతున్నాయి. ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల పైన కూటమిలో చర్చ మొదలైంది. ఇటు అయిదు ఎమ్మెల్సీ స్థానాల అభ్యర్థుల ఖరారు పైన కసరత్తు కొనసాగుతోంది. ఈ సమయంలోనే చంద్రబాబు ఢిల్లీ వెళ్తున్నారు. ప్రధాని మోదీ తో సహా కేంద్ర మంత్రులను కలవనున్నారు. ఈ పర్యటనలో రాజకీయ లెక్కలు చర్చకు రానున్నాయి. కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ఢిల్లీకి చంద్రబాబు ముఖ్యమంత్రి చంద్రబాబు ఈనెల 5, 6 తేదీల్లో ఢిల్లీకి వెళ్లనున్నారు. 5న ఉదయం ఢిల్లీకి వెళ్లనున్న చంద్రబాబు అదే రోజు ప్రధాని మోదీతో సహా పలువురు కేంద్ర మంత్రులను కలిసే అవకాశం ఉంది. అదే రోజు రాత్రి తిరిగి విశాఖపట్నం చేరుకుని, అక్కడే బస చేస్తారు. 6వ తేదీ చంద్రబాబు తోడల్లుడు దగ్గుబాటి వెంకటేశ్వరరావు రాసిన ప్రపంచ చరిత్ర మిగతా 2

## ఏపీలో నిరుద్యోగులకు సర్కార్ అదిరిపోయే న్యూస్..!




**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు కూటమి సర్కార్ అదిరిపోయే వార్త చెప్పింది. ముఖ్యంగా గత కొన్నేళ్లుగా ఉద్యోగ నోటిఫికేషన్లు లేక, వయస్సు మీరిపోతున్న వారికి ఊరట కల్పిస్తూ కూటమి సర్కార్ ఇవాళ కీలక ప్రకటన చేసింది. దీని ప్రకారం రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే వారికి వయో పరిమితిని పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. రెండు కేటగిరీల్లో ఇలా మిగతా 2

### కేసీఆర్ పై అనర్హత వేటు వేయాలని
## హైకోర్టులో పిల్



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్**
భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అధినేత, మాజీ ముఖ్యమంత్రి , ఎమ్మెల్యే కల్వకుంట్ల

### నాగబాబుకు మంచి
## పోర్టుఫోలియో ?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** మెగా బ్రదర్ నాగబాబు మంత్రి అవుతున్నారు. ఆయనకు ఈ చాన్స్ చాలా తొంద రలోనే కలగబో తోంది. నాగబాబు ఎమ్మెల్సీ అవుతున్నారు. అలా తొలి సారి చట్టసభలలో అడుగు పెట్టనున్నారు. ఆయన 2025 మార్చి 30 నుంచి ఎమ్మెల్సీ అవుతారు. అలా 2031 మార్చి 30 దాకా ఆయన చట్టసభ సభ్యత్వానికి ఎలాంటి ఢోకా ఉండదు. ఇక నాగబాబు కేవలం ఎమ్మెల్సీగా ఉండిపోరు అన్నది మిగతా 2

## గడపదాటని షర్మిల !


**మంచి ఛాన్స్ మిస్సవుతున్నారే.. !**



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీ కాంగ్రెస్ అధ్యక్షు రాలు వైఎస్ షర్మిల మంచి ఛాన్స్ మిస్సవుతున్నారా? ప్రస్తుతం నెలకొన్న గ్యాప్ ను ఆమె తనకు, పార్టీకి అనుకూలంగా మలుచుకోలేక పోతున్నారా? అంటే.. ఔననే అంటున్నారు రాజకీయ పరిశీలకులు. రాజకీయంగా ప్రస్తుతం ఏపీలో ఒక పెద్ద గ్యాప్ అయితే కనిపిస్తోంది. కూటమి ప్రభుత్వం పై అంతో ఇంతో పెరుగుతున్న వ్యతిరేకతను అందిపుచ్చుకునేందుకు వైసీపీ పెద్దగా ప్రయత్నాలు చేయడం లేదు. చేసిన మిగతా 2

### చంద్రబాబు, బాలకృష్ణ, లోకేష్‌లపై
## కేసులు పెట్టండి

**వైసిపి నేత, మాజీ మంత్రి రోజా**



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** సినీ నటుడు పోసాని కృష్ణమురళిని అరెస్టు చేయడం దారుణమని వైసిపి నేత, మాజీ మంత్రి రోజా పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని విమర్శించారు. ఎప్పుడో ఆరేళ్ల క్రితం పోసాని కృష్ణ మురళి మాట్లాడితే మనోభావాలు దెబ్బతిన్నాయని మిగతా 2

### పడవ బోల్తా ఘటనలో
## ఇద్దరు మృతి బాధాకరం

- బాధ్యులపై చర్యలు చేపట్టాలి
- గోదావరిలో రాకపోకలపై నియంత్రణ ఎక్కడ?
- అసలు రాత్రివేళ బ్రిడ్జి లంకకు వెళ్లడంలో ఆంతర్యం ఏమిటి
- తక్షణం కంట్రోలు రూమ్ ఏర్పాటుచేయాలి
- మృతుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలి
- పుష్కర్ ఘాట్ పరిశీలించిన మాజీ ఎంపీ భరత్ వ్యాఖ్యలు



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ప్రజల ప్రాణాలంటే కూటమి ప్రభుత్వానికి నిర్లక్ష్యంగా ఉందని వైయస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ విమర్శించారు. స్థానిక పుష్కరాల రేవు సమీపంలో గోదావరిలో పడవ బోల్తా పడిన ఘటనలో ఇద్దరు ప్రాణాలు కోల్పోవడం మిగతా 2

### గోదావరి బోటు ప్రమాదం



## 3

### ఇంటర్ పరీక్షా కేంద్రం తనిఖీ



### బ్రిడ్జిలంకలో సంఘటన బాధ్యులపై
## కేసు నమోదు

- పడవ బోల్తా ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు
- యువత బాధ్యతగా మెలగాలి
- మీడియాతో టీడీపీ నాయకులు కాశి నవీన్, బుడ్డిగ రాధ, జానకిరామయ్య



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** గోదావరిలో బోటు బోల్తా దుర్ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని మిగతా 2

### బొత్సను పెంచేస్తున్నారు..
## సాఫ్ట్ కార్నర్ ఎందుకు ?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** వైసీపీలో సీనియర్ మోస్ట్ లీడర్‌గా బొత్స సత్య నారాయణ ఉన్నారు. ఒక విధంగా ఆయన సీఎం మెటీరియల్. ఉమ్మడి ఏపీకి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి తరువాత సీఎం అవాల్సిన వారు. ఆయన పేరు కూడా చివరిదాకా పరిశీలనలోకి వచ్చి బ్యాడ్ లక్ తో ఆగింది. ఇక ఆయన 23 ఉమ్మడి జిల్లాల ఉమ్మడి ఏపీకి పీసీసీ చీఫ్ గా చేసిన నాయకుడుగా ఉన్నారు. అటువంటి బొత్స వైసీపీలో చేరడం అంటే అది వింతగానే చెప్పుకున్నారు. అయితే బొత్స తన రాజకీయం కోసం వైసీపీని ఆశ్రయించక మిగతా 2

### మాజీ మంత్రి విడుదల రజినీకి
## ఏసీబీ ఉచ్చు!



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి విడదల రజిని, ఐపీఎస్ అధికారి పల్లె జాషువాపై అవినీతి నిరోధక బ్యూరో (ఏసీబీ) దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతోంది. పల్నాడు జిల్లా యడ్లపాడులోని శ్రీ లక్ష్మీ బాలాజీ స్టోన్‌క్రషర్ యజమానులను బెదిరించి రూ. 2.20 కోట్లు అక్రమంగా వసూలు చేసినట్టు వీరిపై ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో జాషువాపై విచారణ చేపట్టేందుకు ఏసీబీ అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17ఏ ప్రకారం ఇటీవల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిగతా 2

### స్థానికంలో పట్టు జారుతోంది
## ప్రమాదమే జగనూ !



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** స్థానికంలో పట్టు కోసం పార్టీలు ప్రయత్ని స్తాయి. ఎందుకంటే.. పై స్థాయిలో నాయకులు బలంగా ఉన్న ప్పటికీ.. క్షేత్రస్థాయిలో జెండా మోసే వారు జెండాలు కట్టే వారు కట్టించేవారు చాలా చాలా ముఖ్యం. ఈ విషయంలో ఏ చిన్న తేడా జరిగినా పార్టీలకు ఇబ్బందే. అందుకే.. టీడీపీ అధినేత చంద్రబాబు వైసీపీ హయాంలో ఈ విషయాన్ని చాలా జాగ్రత్తగా పరిశీలించారు. క్షేత్రస్థాయిలో టీడీపీ కార్యకర్తలపై జరుగుతున్న దాడులను గమనించిన ఆయన రోడ్డెక్కారు. తద్వారా.. పార్టీకి కీలకమైన క్షేత్రస్థాయి స్థానిక నాయకులు, మిగతా 2

# ఎడిటర్ వాయిస్

## ప్రజలకు నిరాశ

టిడిపి కూటమి ప్రభుత్వం అసెంబ్లీలో శుక్రవారం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్ ప్రజల ఆశలు ఆకాంక్షలపై నీళ్లుచల్లింది. అభివృద్ధి, సంక్షేమం తమకు రెండు కళ్లని సర్కారు పేర్కొనగా బడ్జెట్ కేటాయింపులు అందుకు తగ్గట్టు లేవు. రాష్ట్ర చరిత్రలో రూ.3.22 లక్షల కోట్ల బాహుబలి బడ్జెట్ అని ఆకాశమే హద్దుగా ప్రచారం చేసినా సూపర్ సిక్స్, పోలవరం, అమరావతి సహా ముఖ్యమైన పథకాలు, కార్యక్రమాలన్నీ విదిలింపులు, విస్మరణకు లోనయ్యాయి. కార్పొరేట్ సంస్కరణలకు మాత్రం పెద్దపీట వేశారు. కూటమి వచ్చింది లగాయతు 'స్వర్ణాంధ్ర విజన్-2047' ను భుజానికెత్తుకుంది. మోడీ ప్రభుత్వ వికసిత భారత్‌కు ఇది నకలు. బిజెపి ప్రవచించే 'వికాసం' అదానీ, అంబానీలకేనన్నది బహిరంగ రహస్యం. అదే బాటన నడుస్తామని కంకణం కట్టుకున్న చంద్రబాబు ప్రభుత్వంలో లాభపడేది కార్పొరేట్లేనని బడ్జెట్‌ను చూస్తే అర్థమవుతుంది. 'విజన్' సాధనకు ఎంచుకున్న పి-4 తో సహా విధానాలన్నీ ప్రైవేటు, కార్పొరేట్ల మేలు కోసమేనని పంటల ధరల స్థిరీకరణ నిధి రూ.300 కోట్లు మాత్రమే కేటాయించి, వయబిలిటీ గ్యాప్ ఫండ్‌కు బడ్జెట్‌లో ప్రభుత్వం 2 వేల కోట్లు ప్రతిపాదించడంతోనే తెలిసిపోతుంది. ప్రభుత్వం వేసిన ఆదాయ, వ్యయాల అంచనాలు గాలిలో మేడలు కడుతున్నాయి. 2023-24లో వాస్తవ వ్యయం 2.53 లక్షల కోట్లు. 2024-25లో 2.94 లక్షల కోట్ల బడ్జెట్ వేసి 2.74 లక్షల కోట్లకు సవరించారు. సుమారు 20 వేల కోట్లకు ఖర్చు కుదించారు. ఇప్పుడేమో ఏకంగా 3.22 లక్షల కోట్లుగా చూపించారు. గత కొన్నేళ్లల్లో ప్రతిపాదించిన మేరకు ఏనాడూ పూర్తిగా ఖర్చు చేసిన ఉదంతాల్లేవు. అలాంటప్పుడు భారీ అంకెలు కాగితాలకే. వచ్చే ఆదాయంపై వేసిన అంచనాలూ నేల విడిచి సాము చేసినట్టున్నాయి. నిరుడు వచ్చిన మొత్తం ఆదాయం 2.53 లక్షల కోట్లు కాగా ప్రస్తుత ఏడాది 2.94 లక్షల కోట్లు వస్తాయని తొలుత ఎస్టిమేట్ చేసి 2.74 లక్షల కోట్లకు సవరించారు. వచ్చే సంవత్సరం 3.22 లక్షల కోట్లు లభిస్తాయంటున్నారు. పెంచిన 48 వేల కోట్లూ ఎక్కడి నుంచి తెస్తారు? పన్ను ఆదాయం, పన్నేతర ఆదాయం భారీగా పెంచారు. ఆ విధంగా ఆదాయం పెరగాలంటే ప్రజలపై పన్నులు బాదాలి, ప్రభుత్వ ఆస్తులు అమ్మాలి. ఎక్సయిజ్ ఆదాయం 21 నుంచి 27 వేల కోట్లకు పెంచుతామన్నారు. అంటే, ప్రజలకు తాగబోయించి ఆదాయం సమకూర్చుకుంటారన్న మాట. సేల్స్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్, ఎంవి ట్యాక్సలతో జనం వీపు విమానం మోత మోగుతుందని చెప్పకనే చెప్పారు. అప్పులు లక్ష కోట్ల వరకు ఉన్నాయి. ఇంతా చేసినా రెవెన్యూ లోటు 33 వేల కోట్లు, ద్రవ్యలోటు 79 వేల కోట్లన్నారు. చివరాఖరుకు పెరగడం ఖాయమని గత అనుభవాన్ని బట్టి తెలుస్తుంది. ఆదాయం తగ్గితే సంక్షేమానికి కోతలు పడటం ఖాయం. కూటమి హామీలలో ప్రధానమైనవి సూపర్ సిక్స్ పథకాలు. మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు తొలేడాది సగానికి కత్తెరేశారు. వచ్చే ఏట కేటాయింపులు సరిపోను లేవు. అన్నదాతా సుఖీభవ, తల్లికి వందనం మొదటి సంవత్సరం ఎగ్గొట్టారు. వచ్చే ఏడాదికి అత్తెసరు నిధులు ప్రతిపాదించారు. మహిళలకు నెలకు 1,500, బస్సుల్లో ఉచిత ప్రయాణం, నిరుద్యోగ భృతి బడ్జెట్‌లో కనిపించలేదు. తొలి సంతకం చేసిన మెగా డిఎస్‌సిపై అయోమయమే. సూపర్ సిక్స్‌లో మూడు పథకాలను దాటవేస్తే, మేనిఫెస్టోలోని మిగిలిన వందకుపైగా హామీల పరిస్థితేంటోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వ్యవసాయ బడ్జెట్ 48 వేల కోట్లనగా, దానిలో ఉచిత విద్యుత్, ఉపాధి హామీ, ఇరిగేషన్ పద్దులు 32 వేల కోట్లు. ఇదీ 60 శాతం జనాభా ఆధారపడ్డ ప్రాథమిక రంగానికి ప్రభుత్వం ఇచ్చిన ప్రాధాన్యత. కౌలు రైతులకు కొత్త చట్టం తెస్తామన్నారు.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటి పేజీ తరువాయి)

### రష్యాపై ఆంక్షలు ఎత్తివేతకు యోచన!

ఆంక్షలను ఎత్తివేయడానికి యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఇది నిజంగా జరిగితే, ప్రపంచ రాజకీయాల్లో పెను మార్పులు చోటుచేసుకోవచ్చని అటు విశ్లేషకులు భావిస్తున్నారు. రష్యాపై ఆంక్షల తొలగింపునకు ముసాయిదా రెడీ? ట్రంప్ రష్యాపై ఆంక్షలు ఎత్తివేయాలనే ఆలోచన వెనుక ప్రధాన కారణం మాస్కోతో సంబంధాలను మెరుగుపరచుకోవడమేనని తెలుస్తోంది. అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం, ట్రంప్ ఇప్పటికే ఈ దిశగా చర్యలు ప్రారంభించారు.

### మనుషులా..? రోబోలా..?

యాదవ్ తీవ్రంగా స్పందించారు. "వారానికి 90 గంటలు పనిచేయాలని మీరు చెబుతున్నది మనుషుల గురించా? రోబోల గురించా?" అని ప్రశ్నిస్తూ, ఇది సామాన్యుల జీవితాలను ఎంత ప్రభావితం చేస్తుందో వివరించారు. ఆయన అభిప్రాయం ప్రకారం, కుటుంబంతో సమయం గడపడం, భావోద్వేగాలను పంచుకోవడం ప్రతి వ్యక్తికి అవసరం. కేవలం ఆర్థిక పురోగతి కొద్దిమందికి మాత్రమే లాభాన్ని కలిగిస్తే, సామాన్య ప్రజలకు దాని ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు. అఖిలేష్ యాదవ్ బీజేపీ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ, ఆర్థిక వ్యవస్థ 5 ట్రిలియన్ డాలర్ లక్ష్యం సాధించడంలో అవినీతి ముఖ్యమైన అడ్డంకిగా నిలుస్తుందని తెలిపారు. యువతలోని క్రియేటివిటీ, ఉత్పాదకత దేశాభివృద్ధికి దోహదపడుతుందని, అయితే బీజేపీ పాలనలో ఇది సాధ్యం కాకపోతుందని ఆయన వ్యాఖ్యానించారు.

### మనసు మార్చుకున్న జీవీ రెడ్డి

పైన తన గౌరవం చాటుకున్నారు. దీంతో, తిరిగి జీవీ రెడ్డి టీడీపీలో రీ ఎంట్రీ ఇస్తారనే చర్చ సాగింది. అయితే.. జీవీ రెడ్డి తన రాజకీయ భవిష్యత్ పైన స్పష్టమైన ప్రణాళికతో ఉన్నట్లు స్పష్టం అవుతోంది. రాజీనామా నిర్ణయంతో ఫైబర్ నెట్ ఛైర్మన్ జీవీ రెడ్డి తాజాగా తన పదవితో పాటుగా టీడీపీకి రాజీ నామా చేసారు. ఫైబర్ నెట్ లో చోటు చేసుకున్న పరిణామాలు.. అక్కడ ఐఏఎస్ అధికారి తన నిర్ణయాలను అమలు చేయకపోవటం పైన జీవీ రెడ్డి మీడియా సమక్షంలో కీలక వ్యాఖ్యలు చేసారు. ఈ వ్యవహారాన్ని పార్టీ నాయకత్వం సీరియస్ గా తీసుకుంది.

### దొరబాబు చేరిక

మాత్రం అలానే ఉంటారు. గత ఏడాది జరిగిన ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో జనసేన అధినేత పవన్ కల్యాణ్ సేఫ్ గా గెలిచే సీటు ఏది? అనే పెద్ద చర్చ జరిగింది. వాస్తవానికి అప్పటి పరిస్థితుల ప్రకారం పవన్ ఎక్కడినుంచైనా గెలిచే చాన్సుండేది. కానీ, 2019 ఎన్నికల్లో రెండు సీట్లలోనూ ఓడిపోయిన ప్రభావంతో అధినేత కోసం జనసేన శ్రేణులు సేఫ్ సీట్ ను ఎంపిక చేశాయి. ఉమ్మడి తూర్పుగోదావరి.. ప్రస్తుత కాకినాడ జిల్లాలోని పిఠాపురం నియోజకవర్గంలో కాపు సామాజికవర్గం అధికం. దీంతోపాటు జనసేన కూడా చాలా బలంగా ఉంది. ఈ నేపథ్యంలోనే పవన్ పిఠాపురంలో బరిలో దిగాలని నిర్ణయించారు. పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ.. టీడీపీకి బలమైన అభ్యర్థి. కానీ, పవన్ కల్యాణ్ కోసం ఆయన టికెట్ ఇవ్వలేదు.

### బీజేపీ గళం-బలం

కాషాయ పార్టీ ఏదో సంచలనం రేపబోతోందనే అంచనాలు ఏర్పడ్డాయి. కానీ, ఎన్నికలకు ఐదు నెలల ముందు రాష్ట్ర అధ్యక్షిడిని మార్చింది. ఎన్నడూ లేనంతగా 8 సీట్లను గెలుచుకుంది. 15పైగా స్థానాల్లో రెండోస్థానంలో నిలిచింది. ఉమ్మడి ఏపీలోనూ బీజేపీకి అసెంబ్లీలో రానన్ని సీట్లు తెలంగాణలో 2023 ఎన్నికల్లో వచ్చాయి. దీంతోనే ఆ పార్టీ గళం గట్టిగా వినిపించే అవకాశం కలిగింది. ఇక ఎంపీ సీట్ల గురించి చెప్పేదేముంది..? 2014 నుంచి ఆ పార్టీ బలపడుతోంది. గత ఏడాది రికార్డు స్థాయిలో 8 ఎంపీ సీట్లను నెగ్గింది. అయితే, తెలంగాణ నుంచి లోక్ సభలో, అసెంబ్లీలో మంచి ప్రాతినిధ్యమే ఉన్నప్పటికీ తెలంగాణ శాసన మండలిలో మాత్రం ఇప్పటివరకు బీజేపీకి చోటు లేదు. తాజాగా జరిగిన గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలతో ఆ లోటు తీరింది.

### వైసీపీ పెద్దలపై టీడీపీ-బీజేపీల

పుస్తకావిష్కరణ కార్య క్రమంలో పాల్గొంటారు. తిరిగి విశాఖ నుంచే అదే రోజు మధ్యాహ్నం నేరుగా ఢిల్లీ చేరుకుంటారు. 6వ తేదీన ఓ ఆంగ్ల చానల్‌కు సంబంధించిన కార్యక్రమంలో పాల్గొంటారు. ఆర్థిక సంవత్సరం ముగుస్తున్న వేళ కేంద్రం నుంచి ఆర్థికంగా దక్కించుకునే వెసులుబాటు పైన ముఖ్యమంత్రి చర్చలు చేసే అవకాశం కనిపిస్తోంది. కీలక చర్చలు ఇదే సమయంలో రాజకీయంగానూ ఢిల్లీ నేతలతో చర్చించనున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఏపీలో ఎమ్మెల్యే కోటాలో అయిదు ఎమ్మెల్సీ స్థానాల అభ్యర్థుల ఖరారు పైన కసరత్తు జరుగుతోంది. అయిదు స్థానాలు కూటమికే దక్కనున్నాయి. జనసేన నుంచి నాగబాబుకు సీటు ఖాయమైంది. బీజేపీ తమకు ఒక స్థానం ఇవ్వాలని కోరుతోంది. ఈ సమయంలోనే సాయిరెడ్డి రాజీనామా చేసిన రాజ్యసభ స్థానం బీజేపీకి ఇవ్వాలని నిర్ణయించారు. దీంతో, ఎమ్మెల్సీ స్థానం వచ్చే సారి బీజేపీకి కేటాయించేలా టీడీపీ ప్రతిపాదిస్తోంది.

### ఏపీలో నిరుద్యోగులకు సర్కార్

వయో పరిమితిని పెంచారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న యూనిఫామ్, నాన్-యూనిఫామ్ కేటగిరీ ఉద్యోగాలకు వయో పరిమితుల్ని పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీని ప్రకారం యూనిఫామ్ ఉద్యోగాలకు ప్రస్తుతం ఉన్న 34 ఏళ్ల వయో పరిమితిని 42 ఏళ్లకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. అలాగే నాన్ యూనిఫామ్ ఉద్యోగాలకు ప్రస్తుతం ఉన్న వయో పరిమితిని రెండేళ్ల పాటు పెంచారు. తద్వారా రెండు కేటగిరీల్లో దరఖాస్తు చేసుకునే నిరుద్యోగులకు ప్రయోజనం లభించనుంది. ఈనెల 16 తర్వాత ఏనుగు కుంభస్థలాన్ని బద్దలు కొడుతున్న రాశులు ఇవే అయితే ప్రభుత్వం ఇక్కడ ఓ మెలిక పెట్టింది. ఇప్పటికిప్పుడు భర్తీ చేసే ఉద్యోగాలకు ఈ వయో పరిమితి వర్తించకుండా వాయిదా వేసింది. ఈ ఏడాది సెప్టెంబర్ నుంచి వెలువడే ఉద్యోగ నోటిఫికేషన్లకు ఈ వయో పరిమితి పెంపు వర్తిస్తుందని ప్రభుత్వం తెలిపింది. దీంతో సెప్టెంబర్ నుంచి వచ్చే ఉద్యోగ ప్రకటనలకు దరఖాస్తు చేసుకున్న వారికి మాత్రమే ఈ పెంపు వర్తించబోతోంది. మిగతా వారికి మాత్రం ప్రస్తుతం ఉన్న వయో పరిమితి యథాతథంగా ఉండబోతోంది.

### హైకోర్టులో పిల్

చంద్రశేఖర్ రావు (కేసీఆర్) అసెంబ్లీకి హాజరుకావడం లేదని హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలైంది. విజయ్‌పాల్ రెడ్డి అనే వ్యక్తి ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరుగగా, పిటిషనర్ తరఫు న్యాయవాది కేసీఆర్ అసెంబ్లీ సమావేశాల్లో హాజరుకావాల్సిన బాధ్యత ఉందని కోర్టుకు విన్నవించారు.

పిటిషన్‌లో చేసిన ప్రధాన వాదనలు:

ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్ ప్రజా సమస్యలను అసెంబ్లీ వేదికగా లేవనెత్తాల్సిన బాధ్యత ఉంది. గత కొంతకాలంగా ఆయన అసెంబ్లీ సమావేశాలకు హాజరుకావడం లేదు. చట్ట ప్రకారం, ఎప్పటికప్పుడు సమావేశాలకు హాజరుకాని ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించవచ్చని పిటిషనర్ తరఫు న్యాయవాది వాదించారు. ఈ మేరకు అసెంబ్లీ కార్యదర్శికి తగిన ఆదేశాలు ఇవ్వాలని కోర్టును కోరారు.

### పోర్టుఫోలియో ?

తెలిసిందే. ఆయనకు మంత్రి పదవి ఆల్రెడీ ఆఫర్ చేస్తూ కొద్ది నెలల క్రితం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటన కూడా చేసి ఉన్నారు. దాంతో విస్తరి రెడీగా ఉంది. నాగబాబుకు ఇక దక్కేది ఎపుడు అన్నదే మిగిలింది. అయితే ఉగాది వేళ మంచి ముహూర్తాన నాగబాబు మంత్రిగా ప్రమాణం చేస్తారని అంటున్నారు. ఇదిలా ఉంటే తన సోదరుడు నాగబాబుకు మంచి పోర్టుఫోలియో ఇప్పించాలని పవన్ కళ్యాణ్ ఆలోచిస్తున్నారు అని అంటున్నారు. ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబుని తాజాగా కలసినపుడు ఇదే విషయం చెప్పి ఉంటారని ప్రచారం సాగుతోంది. కీలకమైన శాఖలు ఇస్తే నాగబాబుకు కూడా సమర్ధంగా పనిచేసే వీలు ఉంటునని అంతే కాకుండా ఈ మంత్రి పదవుల ద్వారా జనసేన రాజకీయంగా పార్టీ పరంగా కూడా మరింతగా బలోపేతం అయ్యేందుకు వీలు కలుగుతుందని భావిస్తున్నారు. పైగా నాగబాబు జనసేనలో పవన్ తరువాత స్థాయివారుగా ఉంటారు. ఆయనకు కీలక శాఖలు ఇస్తే ఆయన మంత్రిగానే కాకుండా పార్టీ కోసం నిరంతరం పనిచేస్తారు అని అంటున్నారు. దాంతోనే అన్ని విషయాలను దృష్టిలో ఉంచుకుని పవన్ నాగబాబు మంత్రిత్వ శాఖల మీద ప్రత్యేక దృష్టి పెట్టారని అంటున్నారు. ఈ క్రమంలో చూసుకుంటే నాగబాబుకు వాణిజ్య పన్నుల శాఖ కానీ లేదా రోడ్లు భవనాల శాఖ కానీ ఇవ్వాలని నేరుగానే సీఎం ని కోరారని ప్రచారం పెద్ద ఎత్తున సాగుతోంది. అయితే తుది నిర్ణయం మాత్రం సీఎం కే పవన్ వదిలేశారని చెబుతున్నారు. మరి ఈ కీలక శాఖలను మార్చి ఇవ్వాలంటే మంత్రివర్గాన్ని రీ షఫల్ చేయాల్సి ఉంటుందని కూడా చెబుతున్నారు. అయితే నాగబాబు ఒక్కరికే మంత్రి పదవి ఇచ్చి ప్రమాణం చేయిస్తే సరిపోతుందని కూడా కూటమి పెద్దలు ఆలోచిస్తున్నారు. ఒకసారి కనుక రీ షఫిల్ అంటూ కదిపితే చాలా మార్పులు చేర్పులు చేయాల్సి వస్తుందని అంటున్నారు.

### ఏసీబీ ఉచ్చు!

(సీఎస్) అనుమతి పొందింది. ఇక విడదల రజినిపై విచారణకు గవర్నర్ అనుమతిని కోరుతూ లేఖ పంపగా, ప్రస్తుతం అది పెండింగ్‌లో ఉంది. అనుమతి లభించిన వెంటనే అధికారికంగా కేసు నమోదు చేయనున్నారు.

**రూ.2.20 కోట్ల అక్రమ వసూళ్ల ఆరోపణలు :** శ్రీ లక్ష్మీ బాలాజీ స్టోన్‌క్రషర్ యజమానులను బెదిరించి భారీగా డబ్బులు వసూలు చేశారన్న ఫిర్యాదులపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం దర్యాప్తు నిర్వహించి, ప్రభుత్వానికి నివేదిక అందించింది. నివేదిక ప్రకారం.. రూ.5 కోట్లు డిమాండ్ చేసి, అందులో రూ.2.20 కోట్లు వసూలు చేసినట్టు తేలింది. అందులో రూ.2 కోట్లు మాజీ మంత్రి విడదల రజినికి, రూ.10 లక్షలు ఐపీఎస్ అధికారి జాషువాకు, మిగిలిన రూ.10 లక్షలు రజినికి చెందిన వ్యక్తిగత సహాయకుడికి వెళ్లినట్టు ఏసీబీ విచారణలో వివరాలు బయటపడ్డాయి.

### ప్రమాదమే జగనూ !

కార్యకర్తలను నిలుపుకొనే ప్రయత్నాలు చేశా రు. ఇది కీలకమైన బలంగా మారి.. కూటమి అధికారంలోకి వచ్చేందుకు సాయం చేసింది. అయితే.. ఇప్పుడు వైసీపీ స్థిమితంగా ఉన్న క్షేత్రస్థాయి బలం కూలిపోతోంది. నాయకులు ఉన్నా.. చేతులు ఎత్తేస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. దీనికి ప్రధానంగా రెండు కారణాలు కనిపిస్తున్నాయి.

### గడపదాటని షర్మిల !

చోట ఆపార్టీ వైపు ప్రజలు కూడా చూడడం లేదు. ఉదాహరణకు వలంటీర్లు రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల మందికిపైగానే ఉన్నారు. వీరంతా కూటమి బాధితులు. వీరిని కొనసాగిస్తామని చెప్పినా.. ఇతర కారణాలతో కూటమిసర్కారు వీరిని పక్కన పెట్టింది. దీంతో వీరు ఎటు మొగ్గు చూపాలన్న ప్రశ్న అలానే ఉంది. ఇక, సచివాలయాలను దాదాపు సుప్త చేతనావస్థకు చేర్చారు.

### కేసులు పెట్టండి

అందుకు ఇప్పుడు అరెస్టు చేశారంటూ రోజా ఆగ్రహం వ్యక్తం చేశారు. **చంద్రబాబు, బాలకృష్ణ, లోకేష్ లపై మండిపడిన రోజా :** ఇదే సమయంలో చంద్రబాబు, బాలకృష్ణ, లోకేష్ ల పైన మండిపడిన రోజా గతంలో ప్రధాని మోదీ వ్యక్తిత్వాన్ని హననం చేస్తూ వీరు మాట్లాడలేదా అంటూ ప్రశ్నించారు. మరి బాలకృష్ణ, లోకేష్, చంద్రబాబుల పైన ఇదే సెక్షన్ కింద కేసు నమోదు చేయగలరా అంటూ రోజా సవాల్ విసిరారు. చంద్రబాబుకు ఎదురు మాట్లాడిన ఆయన తప్పులను ఎత్తి చూపిన సహించలేకపోతున్నారని కావాలని అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపుతున్నారని రోజా మండిపడ్డారు.

### ఇద్దరు మృతి బాధాకరం

పట్ల ఆయన విచారం వ్యక్తంచేసారు. మంగళవారం ఉదయం పుష్కర్ ఘాట్ ని ఆయన పరిశీలించారు. అనంతరం మాజీ ఎంపీ భరత్ రామ్ మీడియాతో మాట్లాడుతూ కోటిలింగాల ఘాట్ నుంచి తరచూ బ్రిడ్జి లంకకు జనాలు బోట్ల మీద బ్రిడ్జి లంకకు వెళుతున్నట్లు తెలుస్తోందన్నారు. అసలు ఇలా ఎందుకు వెళుతున్నారో పర్యవేక్షణ ఏమైనా ఉందా అని ఆయన ప్రశ్నించారు. పైగా రాత్రి వేళ బ్రిడ్జి లంకకు వెళ్లాల్సిన అవసరం ఏముందన్నారు. పేకాట కోసమా, పార్టీలు చేసుకోడానికా, మరి దేనికోసం వెళ్తున్నారో అర్థంకాని పరిస్థితి నెలకొందని ఆయన వాపోయారు. గతంలో ఇదే పుష్కరాల రేవులో ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా 29మంది ప్రాణాలు కోల్పోయారని మార్గాని భరత్ రామ్ గుర్తుచేసారు. మళ్ళీ పుష్కరాలు రాబోతున్నాయని, అటువంటి పరిస్థితిల్లో ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటోందని ఆయన నిలదీశారు. ఒకపక్క లంకలోని రెస్టారెంట్ దగ్గరకు టూరిజం బోటులో జనం వెళుతున్నారని, అలాంటప్పుడు రిస్క్యూ ఆపరేషన్ ఏమైనా చేస్తున్నారా అని భరత్ రామ్ ప్రశ్నించారు. అక్కడ ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులని అన్నారు. నిన్న ప్రమాదం రాత్రి 7గంటలకు జరిగితే, నగర నడిబొడ్డులో ఘటన జరిగితే రిస్క్యూ ఆపరేషన్ టీమ్ రాత్రి 11గంటల ప్రాంతానికి వచ్చారంటే ఎంత అన్యాయం అని ఆయన ఆశ్చర్యం వ్యక్తంచేసారు. ఎందుకంటే 12మంది బోటులో వెళ్తే, పదిమందికి ఈత రావడం వలన వచ్చేసినట్లు చెబుతున్నారని మిగిలిన ఇద్దరు ఈతరాక పోవడం వలన ప్రాణాలు కోల్పోయారని అంటున్నారని భరత్ పేర్కొన్నారు. ఇలాంటి ప్రమాదకర పరిస్థితులు జరుగుతుంటే అసలు ఏమిచేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఇది ప్రభుత్వ వైఫల్యంగా భరత్ పేర్కొన్నారు. ఏడాదిన్నరలో పుష్కరాలు జరుగబోతున్న సమయంలో ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపడుతోందని ఆయన ప్రశ్నించారు. గతంలో వైసిపి ప్రభుత్వంలో శంకర మఠం ఎదురుగ ఉండగా కంట్రోలు రూమ్ ఏర్పాటుచేయించి, పాపికొండలు టూర్ కి సంబంధించి పర్యవేక్షణ చేయించామని భరత్ గుర్తుచేశారు. కనీసం దాన్ని 24గంటలూ పనిచేసేలా చూడాలి కదా అని ఆయన ప్రశ్నించారు. పర్యవేక్షణ జరగడం లేదంటే ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉందని అర్థం అవుతోందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం బుద్ధి తెచ్చుకుని కంట్రోలు రూము ఏర్పాటుచేయాలని డిమాండ్ చేసారు. వైసిపి ప్రభుత్వ హయాంలో ఇలాంటి దురదృష్టకర ఘటనలు జరిగితే, 20లక్షలు, 25లక్షలు చొప్పున ఎక్స్ గ్రేషియా ప్రకటించేదని ఆయన పేర్కొన్నారు. చంద్రబాబు తక్షణం స్పందించి మృతుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా ప్రకటించి, ఆ కుటుంబాలకు న్యాయం చేయాలని భరత్ రామ్ డిమాండ్ చేసారు. అలాగే బాధ్యులపై తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు. ముఖ్యంగా కోటిలింగాల రేవులో ఎమ్మెల్యే మనుషులు ఇసుక ర్యాంపులు నడుస్తున్నాయని, 12,13సొసైటీలు రోజూ యథేచ్ఛగా బోట్లమీద బోట్లు పనిచేస్తున్నాయని, కొన్ని వందల లాయిరీల్లో ఇసుక తరలిస్తున్నారని భరత్ రామ్ పేర్కొన్నారు. వైసిపి హయాంలో ఇలా లేదన్నారు. కనీసం బోట్లమీద ఇసుక కోసం వెళ్లేవారు కూడా పడవ ప్రమాదంపై స్పందించలేదని ఆయన వాపోయారు. వీళ్ళు స్పందించి ఉంటె, ఆ ఇద్దరి ప్రాణాలు దక్కేవని, డబ్బులు దోచేయడంలో ఉన్న శ్రద్ధ ప్రజలను కాపాడడంలో లేదని ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకోవాలని ఆయన హితవు పలికారు. మహాశివరాత్రి రోజున తాడిపూడిలో ఆరుగురు యువకులు చనిపోవడంతో పాటు తరచూ ప్రమాదాలు జరుగుతున్నందున కార్యాచరణతో చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని భరత్ డిమాండ్ చేసారు.

**గౌతమీ సూపర్ బజార్ వ్యవహారం నిగ్గు తేల్చాలి :** గౌతమీ సూపర్ బజార్ కి చెందిన స్థలం లీజు విషయంలో తనకు ఐదుకోట్ల రూపాయలు లంచం ఇచ్చినట్లు ఆరోపించిన ఈవీఎం ఎమ్మెల్యే ఇప్పుడు అక్కడ నిర్మాణాలు జరుగుతుంటే ఏమిచేస్తున్నట్టు అని భరత్ ప్రశ్నించారు. ఎందుకు ఆపడంలేదని ఆయన నిలదీశారు. మరి ఈవీఎం ఎమ్మెల్యేకు డబ్బులు ముట్టాయేమో అని ఆయన అనుమానం వ్యక్తంచేసారు. అన్యాయంగా అక్రమంగా లీజుకి ఇచ్చారని మీరే చెప్పి, ఇప్పుడు నిర్మాణం జరుగుతుంటే ఆపకుండా ఎందుకు తాత్సారం చేస్తున్నారని భరత్ నిలదీశారు. తమకు అంటుకున్న బురదను ఎదుటివారిపైన జల్లేయడం అంటే ఇదేనని ఆయన వాపోయారు. సూపర్ బజార్ స్థలాన్ని పరిరక్షించే చర్యలు చేపట్టి, నిర్మాణం ఆపాలని, లేకుంటే తాము అక్కడ ధర్నా చేస్తామని ఆయన ప్రకటించారు. నిజం నిగ్గు తేలాలని ఆయన అన్నారు.

### కేసు నమోదు

తమ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పోలీసులను ఆదేశించారని తెలుగుదేశం పార్టీ నాయకులు చెప్పారు.ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అసెంబ్లీ సమావేశాల కోసం విజయవాడలో ఉన్న ఇక్కడకు ఫోన్ చేసి పోలీసులను నివేదిక కోరారని వారు తెలిపారు.ఎమ్మెల్యే సూచనల మేరకు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశి నవీన్ కుమార్,నగర టీడీపీ ప్రధాన కార్యదర్శి బుడ్డిగ రాధ, ఉపాధ్యక్షుడు ఉప్పులూరి జానకిరామయ్య మంగళవారం ఉదయం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ కు వెళ్ళి దుర్ఘటనపై డీఎస్పీ,ఇతర పోలీసు అధికారులతో చర్చించి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడారు.యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కాశి నవీన్ కుమార్ కోరారు.ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ వల్ల సోమవారం నగరంలో ఎక్కడా మద్యం విక్రయాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారని,అయితే కొందరు గోదావరి లంకల్లోని బ్రిడ్జి లంక వద్ద జూదం, కోడిపందాలు వంటి కార్యక్రమాలు నిర్వహించడంతో సుమారు 12 మంది ఈ బోటుపై అక్కడకు వెళ్ళారని పేర్కొన్నారు.వారు మద్యం సేవించి తిరిగి వస్తుండగా బోటు బోల్తాపడిందని వారిలో ఇద్దరు ఈత రాక చనిపోయారని,మిగతావారు సురక్షితంగా ఒడ్డుకు చేరుకున్నారని వివరించారు. ఈ విషయంలో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డీఎస్పీతో కూడా చెప్పినట్లు వివరించారు.బుడ్డిగ రాధ మాట్లాడుతూ బ్రిడ్జిలంకలో మద్యం, కోడిపందాలు నిర్వహించిన మల్లయ్య పేటకు చేందిన ముగ్గరని పోలీసులు గుర్తించి వారిపై కేసులు నమోదు చేశారని తెలిపారు.తమ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అసెంబ్లీ సమావేశాల్లో ఉన్నా విజయవాడ నుంచి ఎప్పటికప్పుడు ఇక్కడి పరిస్థితులను సమీక్షిస్తున్నారని చెప్పారు.ఉప్పులూరి జానకి రామయ్య మాట్లాడుతూ ప్రజలు,యువత కూడా బాధ్యతతో మెలిగి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు.ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పోలీసు అధికారులతో ఇప్పటికే చెప్పారని ఆయన అన్నారు.ప్రజలు సహకరించాలని కోరారు.

### సాఫ్ట్ కార్నర్ ఎందుకు ?

తప్పింది కాదని కూడా అంటారు. ఇక బొత్సకు బలమైన సామాజిక వర్గం దన్నుగా ఉంది. అంతే కాకుండా ఆయన రాజకీయ వ్యూహాలు కూడా వేరే లెవెల్ లో ఉంటాయి. అంగబలం అర్థబలం దండిగా ఉన్న బొత్సకు వైసీపీలో జగన్ అందుకే ఎక్కువగా విలువ ఇస్తారు. ఆయనను అయిదేళ్ళ పాటు మంత్రిగా కొనసాగించారు అంటే బొత్సకి ఇస్తున్న ప్రయారిటీగానే చూడాలి. ఇక ఇలా బొత్స ఓడగానే అలా శాసనమండలి మెంబర్ అయ్యారు. ఆ వెంటనే లీడర్ ఆఫ్ అపొజిషన్ గా కేబినెట్ ర్యాంక్ పదవిని సంపాదించారు. ఇక వైసీపీ అసెంబ్లీకి రాని నేపథ్యంలో శాసనమండిలే పెద్ద దిక్కుగా ఉంది. అక్కడ బొత్స తన అనుభవం అంతా ఉపయోగించి అధికారం పక్షాన్ని నిలదీస్తున్నారు. చిత్రమేంటి అంటే వైసీపీ నుంచి ఏ గొంతు పెద్దగా లేచినా అధికార పక్ష సభ్యులు గట్టిగా రివర్స్ ఎటాక్ చేస్తారు. అలాంటిది బొత్స ధాటీగా మాట్లాడుతున్నా పెద్దగా అధికార పక్షం నుంచి చెక్ పెట్టేది లేకుండా పోతోంది అంటున్నారు. అంతే కాదు బొత్స మీద పరుష పదజాలం కూడా ఉపయోగించడం లేదు. ఆయనకు కావాల్సినంత సేపు సభలో మాట్లాడే వీలు కల్పిస్తున్నారు. దాంతో బొత్స మండలిలో హైలెట్ అవుతున్నారు. ఇలా ఎందుకు అన్నదే ఇపుడు రాజకీయంగా చర్చ సాగుతోంది. వైసీపీలో ఇప్పటిదాక జగన్ తప్ప మరో పేరు వినిపించేది కాదు, కానీ వైసీపీ అసెంబ్లీకి వెళ్ళక పోవడం వల్ల మండలిలో బొత్స చాలా కీలకంగా మారిపోయారు ఆయన వాయిస్ మాత్రమే ఇపుడు వినిపిస్తోంది. దాంతో అమాంతం బొత్స ఇమేజ్ కూడా పెరిగిపోతోంది. ఏపీలో ప్రతిపక్ష నాయకుడు అంటే బొత్స అన్నంతగా పరిస్థితి ఉంది. ఇక రాజకీయంగా ఎంతో అనుభవం ఉన్న బొత్స కూడా తనకు దక్కిన ఈ అవకాశాన్ని ఏ మాత్రం వదులుకోవడంలేదు. ఆయన కూడా కూటమి ప్రభుత్వం మీద దూకుడు చేస్తూ పదునైన విమర్శలు చేస్తున్నారు. అయితే బొత్స ఈ విధంగా చేస్తున్నా అధికార పక్షం ఆయనను అలా ప్రోత్సహిస్తున్నారా అన్నదే కొత్త చర్చగా ఉంది. వైసీపీలో బడా లీడర్లను టార్గెట్ చేస్తున్న కూటమి పెద్దలు బొత్స విషయంలో సాఫ్ట్ కార్నర్ తో ఉన్నారని ప్రచారమూ ఉంది. బొత్స సైతం పార్లమెంటరీ లాంగ్వేజ్ ని ఎక్కడా మిస్ అవకుండా మాట్లాడుతూ అధికార పక్ష సభ్యుల మీద వ్యక్తిగత విమర్శలు చేయడం లేదు. పాలసీనే ఆయన మాట్లాడుతున్నారు. ఇక వైసీపీలో నంబర్ టూ గా బొత్స అన్నది కూడా ఇపుడు ప్రచారంలో ఉంది. ఆ విధంగా బొత్సను పెంచడం ద్వారా వైసీపీలో ఆయన స్థాయిని రెట్టింపు చేయడం ద్వారా ఆ పార్టీలో ఏదైనా జరగకపోతుందా అన్నది కూటమి పెద్దల వ్యూహంగా ఉందా అన్నది కూడా చర్చగా ఉంది. ఇక బొత్స విషయం తీసుకుంటే ఆయనకు 2028 చివరి వరకూ ఎమ్మెల్సీ పదవి ఉంది. దాంతో పాటు కేబినెట్ ర్యాంక్ తో కూడిన లీడర్ ఆఫ్ అపొజిషన్ పదవి ఉంది. దాంతో ఆయన వైసీపీలోనే ఉంటూ పోరాటం చేయవచ్చు. ఈలోగా ఆయన రాజకీయ ఇమేజ్ ని పెంచుకోవచ్చు. ఈ విధంగా బొత్స దూకుడునే తన రూట్ గా మార్చుకుంటే వైసీపీలో జగన్ కాదు బొత్స లీడర్ ఆఫ్ అపొజిషన్ అని ఆయనే ప్రజా పక్షం అని చూపించడానికి అన్నట్లుగా చాన్స్ ఇస్తూ పోతోంది అని అంటున్నారు. చూడాలి మరి జగన్ గైర్ హాజరు వేళ మండలిలో వైసీపీ పెరిగింది. బొత్స ఇమేజ్ కూడా పెరిగింది. ఇదే తీరు రానున్న కాలమంతా కొనసాగితే బొత్స రాజకీయ దూకుడుని కూడా ఆపేవారు ఎవరూ లేరనే అంటున్నారు.





# గోదావరి బోటు ప్రమాదం

## - బోటు బోల్తా ఘటనలో ఇద్దరు మృతి - మృతదేహాలు లభ్యం - పది మంది సురక్షితం




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాజమహేంద్రవరం స్థానిక పుష్కర్ ఘాట్ వద్ద హేవ్ లాక్ వంతెన వద్ద గోదావరిలో బోటు బోల్తా పడిన ఘటనలో ఇద్దరు మరణించారు. ఈ ప్రమాదం నుంచి పది మంది సురక్షితంగా బయటపడ్డారు. సోమవారం మధ్యాహ్నం గోదావరి మధ్యలో సేద తీరేందుకు 23 మంది పుష్కర ఘాట్ నుంచి బోట్ లో బయలుదేరి బ్రిడ్జి లంకకు వెళ్లారు. తిరిగి రాత్రి ఏడు గంటల సమయంలో అక్కడి నుంచి 12 మందిని పుష్కరఘాటు తెచ్చి దించేశారు. మరలా బ్రిడ్జిలంక వెళ్లి మిగిలిన 11 మందిని బోట్ పై తీసుకొస్తుండగా, హేవ్లాక్ వంతెన 8వ నంబర్ పిల్లర్ ను బోటు ఢీకొంది. బోటు పాక్షికంగా ధ్వంసమై, నీరు చేరడంతో నదిలో బోల్తాపడింది.స్థానిక మత్స్యకారులు బోటు నడిపే వ్యక్తితో పాటు, పది మందిని సురక్షితంగా బయటకు తీసుకువ చ్చారు. రాజ మండ్రి సింహాచలనగర్ చెందిన ఇస్త్రీ పని చేసే చవల అన్నవరం (52), కాతేరుకు చెందిన ఏసీ మెకానిక్ గాడరాజు(23) గల్లంతయ్యారు. స్థానికులు ఈ విషయాన్ని త్రీటౌన్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో, సెంట్రల్ జోన్ డీఎస్పీ రమేష్ బాబు,



ఎస్సైలు, సిబ్బంది, జిల్లా అగ్ని మాపకాధికారి లూథర్ కింగ్, సహాయ అగ్నిమాప కాధికారి శ్రీనివాసరావు,డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, తమ సిబ్బందితో పుష్కరాలరేవుకు చేరుకున్నారు. గల్లంతైన వారి కోసం ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారు. మత్స్యశాఖ అధికారులతో చర్చించి, పడవలను రప్పించి, అగ్నిమాపక సిబ్బంది, మత్స్య కారులు సంఘటన ప్రాంతంలో



గాలింపు చర్యలు చేపట్టారు. విషయం తెలుసుకున్న జాయింట్ కలెక్టర్ చిన్నరాముడు, అడిషనల్ ఎస్పీ సుబ్బరాజు పుష్కరాలరేవుకు చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించారు. ముమ్మర గాలింపు అనంతరం అన్నవరం, రాజు మృతదేహాలు లభ్యమయ్యాయి.



## సర్వేను వేగవంతం చేయాలి



**ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆదేశించిన వర్క్ ఫ్రమ్ హోమ్ సర్వే వేగవంతంగా పూర్తి చేయాలని ఎంపిడివో, ఇన్‌ఛార్జి డిఎల్‌పిఒ ఐ.రాజు సచివాలయ అధికారులకు ఆదేశించారు. మండలంలోని చింతలూరులో జరుగుతున్న సర్వేను మంగళవారం ఆయన క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ పరిశ్రమలు, హౌస్ హెూల్డ్స్, భూముల సర్వే, యానిమల్ హస్బండ్రీ వంటి ప్రతి యాప్ ను అనునిత్యం సిబ్బంది అప్డేట్ చేస్తున్నారన్నారు. అలాగే గ్రామాల వారిగా జరగాల్సిన సర్వే త్వరితన పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించిన నియమాలు, నిబంధనలు, చట్టాల రూపకల్పన, నిర్వహణ తదితర అంశాలను వివరించారు. అలాగే ప్రతి గ్రామ పరిధిలోని గహాలతో పాటు, పరిశ్రమల స్థితి గతులను సమగ్ర సర్వే చేస్తూ ఆన్‌లైన్‌లో వివరాలు నమోదులు జరుగుతున్నాయన్నారు. ఈ పరిశ్రమల ప్రాంతంలో నిరుద్యోగ యువతకు శిక్షణ ద్వారా ఉపాధి కల్పన, పరిశ్రమలు అభివృద్ధి చెందితే పంచాయతీలకు ఆదాయ వనరుగా కూడా సమకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్ కృష్ణవేణి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉభయ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీగా పేరాబత్తుల ఘనవిజయం

### - పేరాబత్తులకు పలువురు అభినందనలు

**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్:** ఉభయ గోదావరి జిల్లాల ఎన్డీఏ పట్టభద్రుల ఎమ్మెల్సీగా పేరాబత్తుల రాజశేఖర్ ఘన విజయం సాధించడంతో తెదేపా శ్రేణులు సంబరాలు చేసుకున్నాయి. మంగళవారం పశ్చిమగోదావరి జిల్లా ఏలూరులో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు సందర్భంగా కౌంటింగ్ కేంద్రం వద్దకు తెదేపాశ్రేణులు భారీగా తరలి వెళ్లాయి. కున్ని రౌండ్లకే పేరాబత్తులకు ప్రత్యర్థి దిడ్ల వీర రాఘవులు కంటే అత్యధిక మెజార్టీ రావడంతో విజయం వన్‌సైడ్ కావడంతో పలువురు పేరాబత్తులకు అభినందనలు తెలియజేస్తూ సంబరాలు చేసుకున్నారు.





ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, చంద్రబాబు నాయుడు టూర్ ప్రోగ్రాం కన్వీనర్ పెందుర్తి వెంకటేష్, వెంకటేష్ తనయుడు అభిరామ్ తదితరులు పేరాబత్తులకు అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా కోరుకొండ మండలానికి చెందిన పలువురు తెదేపా నాయకులు ఏలూరులో కౌంటింగ్ కేంద్రాల వద్ద పేరాబత్తుల రాజశేఖర్ విజయానికి హర్షం వ్యక్తం చేస్తూ, రాజశేఖర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియ జేశారు. కోరుకొండ మండలంలో పేరా బత్తుల విజయానికి తెదేపాశ్రేణులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌కు ప్రతిపక్ష హెూదా అడిగే నైతికత లేదు

### - పాత్రికేయుల సమావేశంలో బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు సోము విమర్శ

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి రాజమండ్రి బిజేపి జిల్లా పార్టీ కార్యాలయంలో బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. సోము వీర్రాజు మాట్లాడుతూ వైసీపీ నేత,మాజీ సిఎం వై.ఎస్ జగన్ కు ప్రతిపక్ష హెూదా అడిగేందుకు నైతికత లేదు. 2014లో 67 సీట్లు ప్రజలు ఇచ్చినప్పుడు ప్రతిపక్షంగా అసెంబ్లీకి వెళ్లావా... నాడు ప్రజగొంతు వినిపించే అవసరం రాలేదా..అసెంబ్లీనీ వదిలి రోడ్లు పట్టుకుని నడవలేదా..ఇప్పుడు ఆర్ ఆర్ ఆర్ మొఖం అసెంబ్లీలో చూడలేకనే జగన్ అసెంబ్లీ కి రాలేకపోతున్నాడు..అందుకే రాని ప్రతిపక్ష హెూదాను అడిగితే అదిరాదు..ఈయన అసెంబ్లీకి వెళ్ళడు..జీవితాంతం అధికారంలో ఉండి దోసెయ్యాలనీ జగన్ అనుకున్నాడు,అందుకే బటన్ నొక్కి డబ్బులేస్తే చాలు అనుకుంటే ప్రజలు జగన్ కు తగిన బుద్ధి ఎన్నికల్లో చెప్పారు. నేరుగా ప్రజలకు డబ్బులిస్తే ఓట్లు పడిపోతాయా.. సంక్షేమం, అభివృద్ధి లేకుండా రాష్ట్ర అభివృద్ధి జరగదు. మాజీ సిఎం జగన్ ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాలను రద్దు చేసి, నా ఎస్సీ, నా ఎస్టీ అంటే ఎలా? జగన్ హయంలో ఇసుక, గ్రానైట్, గనులు దోచుకున్నాడు.. ఇసుక వేలం పాట పెట్టండి.. తక్కువ ధరకు పంపిణీ చేయవచ్చు,వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రం అన్ని విధాలా దెబ్బ తింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం హయాంలో



అభివృద్ధికి బాటలు వేస్తుంది. కేంద్రం నుంచి ఎపీకి నిధులు భారీగా అభివృద్ధికి వస్తున్నాయి. జగన్ యాహంలో కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేయలేదు, జలజీవన్ మిషన్ కింద రాష్ట్రానికి వచ్చే నిధులు వెనక్కి వెళ్లాయి. ఇప్పుడు డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ జలజీవన్ మిషన్లో 69 వేల కోట్లతో ప్రతిపాదనలు పంపారు..త్వరలోనే జలజీవన్ మిషన్ లో నిధులు మంజూరు కానున్నాయి..రాష్ట్రంలో టూరిజం అభివృద్ధికి ఎన్నో అవకాశాలు వున్నాయి. కోనసీమలో టూరిజం అభివృద్ధికి పుష్కలంగా వనరులు వున్నాయి..పర్యాటక మంత్రి కందుల దుర్గేశ్ కు వివరంచా అని ఈ సంధర్భంగా వీర్రాజు మాట్లాడారు. సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రేలంగి శ్రీదేవి, బొమ్మల దత్తు, అడబాల రామకృష్ణ,నర్సిపల్లి హారిక, తదితరులు పాల్గొన్నారు.

## రాయవరం క్రికెట్ బెట్టింగ్ రాయులకు ఈ నెల 18 రిమాండ్

**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మండపేట రూరల్ సర్కిల్ రాయవరం పోలీస్ స్టేషన్ పరిధిలో సోమేశ్వరంలో క్రికెట్ బెట్టింగ్ ఆడుతూ అరెస్ట్ అయిన ఆరుగురు ముద్దాయిలకు అనపర్తి ఇంచార్జ్ మెజిస్ట్రేట్ వారు ఈ నెల 18 వ తేదీ వరకు జ్యుడీషియల్ రిమాండ్ విధించడం జరిగింది.ఎలాంటి వారైనా సరే క్రికెట్ బెట్టింగ్ కి పాల్పడని వారి పై చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కాబట్టి యువత గమనించి ఎవరు బెట్టింగ్ జోలికి వెళ్లి ఇబ్బందులు పడవద్దు అని తెలియ జేయడం జరిగింది. ఇటువంటి అసాంఘిక కార్యక్రమా లపై ఎటువంటి సమాచారం ఉన్న వెంటనే పోలీసువారికి అందజేయ వలసిందిగా పి.దొరరాజు ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మండపేట రూరల్ సర్కిల్ తెలిపారు.

# ఇంటర్ పరీక్షా కేంద్రం తనిఖీ

**అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక శ్రీ చైతన్య నారాయణ జూనియర్ కళాశాలలోని ఇంటర్ పరీక్షా కేంద్రాలను మంగళ వారం జిల్లా రెవెన్యూ అధికారి బిఎల్ఎన్.రాజకుమారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటర్ పరీక్షలు జిల్లా వ్యాప్తంగా ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయని అన్నారు. ప్రశాంత వాతావరణంలో విద్యా ర్థులు పరీక్ష రాసేందుకు చేసిన ఏర్పాట్లు సౌకర్యా లను పరిశీలించారు. పరీక్షకు హాజరు కాని వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. వేసవి నేపథ్యంలో తాగు నీటికి ఇబ్బంది లేకుండా తీసుకున్న చర్యలతో పాటు వైద్య శిబిరాన్ని పరిశీలిం చారు. ఓఆర్ఎస్ ప్యాకెట్ల తోపాటు అత్యవ సర మందులు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రంలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలతో పాటు భద్రతా ఏర్పాట్లను ఆమె పరిశీలించి తగు సూచన లు చేశారు సిట్టింగ్ స్క్వాడ్ ద్వారా వివరాలు అడిగి తెలుసుకున్నారు. చీఫ్ సూపరింటెండెంట్‌తో సహా ఇన్విజిలేటర్లు, పరీక్షా విధులకు కేటాయించిన ప్రతి ఒక్కరినీ తనిఖీచేసి మాత్రమే లోపలికి అనుమతిం చాలన్నారు. అత్యవసర కమ్యూనికేషన్ నిమిత్తం చీఫ్ సూపరింటెండెంట్ వారికి మాత్రమే కీప్యా డ్ సెల్‌ఫోన్ అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్ష రాసే విద్యార్థులకు గదుల్లో గాలి, వెలుతురు బాగా ఉండేలా చూసుకోవాలని అన్నారు. ఏమాత్రం విద్యార్థులు అసౌకర్యానికి గురికాకుండా చూడాలని అన్నారు. ఇంటర్మీడియెట్ విద్య పాఠశాల



విద్య, రెవెన్యూ, పోలీస్, ప్రజా రవాణా, వైద్య ఆరోగ్యం, విద్యుత్, పోస్టల్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పరీక్షలు సజావుగా నిర్వహించేలా చూడాలన్నారు. ఈ నెల ఒకటో తేదీన ప్రారంభమైన ఇంటర్ థియరీ పరీక్షలు మార్చి 20వ తేదీ వరకు 40 కేంద్రాల్లో 27,312 మంది విద్యార్థిని, విద్యార్థులు హాజరవుతున్నారన్నారు పరీక్ష పత్రాలను స్టోరేజ్ పాయింట్ల నుంచి పరీక్షా కేంద్రాలకు తరలింపు మొదలు ప్రతి దశలోనూ అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఎలాంటి మాస్ కాపీయింగ్, ఫేక్ న్యూస్ సంఘటనలు చోటు చేసుకోకుండా అప్రమత్తంగా వ్యవహరిం చాలన్నారు ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలతో పాటు పలు సిటింగ్ స్క్వాడ్లు విధుల్లో పాల్గొన్నాయని అన్నారు.

## పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి వహించాలి

### ఈవోపిఆర్డి ఆర్ శ్రావణ్‌కుమార్

**చాగల్లు (తూర్పు గోదావరి), విశ్వం వాయిస్ న్యూస్:** గ్రామాల్లో పారిశుధ్యంపై పంచాయతీ కార్యదర్శులు దృష్టి వహించాలని చాగల్లు మండలం ఈవోపీఆర్డి ఆర్.శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు చాగల్లు మండలంలో పారిశుధ్యంపై స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు మంగళవారం ఉదయం ఐదున్నర గంటల నుంచి స్థానిక క్లాప్ నేత్రాల ద్వారా ప్రతి ఇంటి నుంచి చెత్తన సేకరించి సంపద తయారీ కేంద్రాలకు తరలించారని పేర్కొన్నారు. గ్రామస్తులు తడి చెత్త పొడి చెత్తను వేరువేరుగా చెత్తకుండీలో వేయాలని సూచించారు. అనంతరం బిన్, బ్యాగ్ వ్యవస్థ గురించి



స్థానిక మహిళలకు వివరించారు. దీనిలో భాగంగానే నెలటూరు గ్రామంలో చెత్త సేకరణ పనులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శి నెహ్రుహెు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# సునీల్ జన్మదిన వేడుకలు

**- హాజరైన వైసీపీ యువజన విభాగం కన్వీనర్లు - జక్కంపూడి గణేష్,చోడే శ్రీ కృష్ణ**

**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రముఖ పారిశ్రామికవేత్త, వైఎస్సార్‌సీపీ కాకినాడ పార్లమెంటరీ నియోజకవర్గ ఇంచార్జ్ చలమలశెట్టి సునీల్ జన్మదినోత్సవ వేడుకలు మంగళవారం హైదరాబాద్‌లో ఘనంగా జరిగాయి. యువజన విభాగం మండపేట నియోజకవర్గ కన్వీనర్ చోడే శ్రీ కృష్ణ మాట్లాడుతూ వేడుకల్లో భాగంగా ఉమ్మడిగోదావరి జిల్లాల వైసీపీ యువజన విభాగం రీజనల్ కోఆర్డినేటర్ జక్కంపూడి విజయ్ గణేష్ మోహన్ ఆధ్వర్యంలో చిరంజీవి బ్లడ్ బ్యాంకు నందు సుమారు వంద మందితో రక్తదానం చేసినట్టు తెలిపారు.



# వర్క్ ఫ్రం హెూం సర్వే పూర్తి చేయాలి

**- ఎంపిడిఓ కృష్ణ మోహన్**

**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ పర్యవేక్షిస్తున్న వర్క్ ఫ్రం హెూం సర్వే మండలంలో త్వరితగతిన చేపట్టాలని ఈ నెల 8వ తేదీ నాటికి 100% పూర్తి చేయాలని ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది ని ఆదేశించారు. మంగళవారం ఉదయం నుండి గోపాయ లంక, అల్లవరం, బోడసకుర్రు తదితర గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో పర్యటించి సర్వే తీరును ప్రత్యక్షంగా పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. 35441 మంది పౌరుల వివరాలు నమోదు చేయాల్సి ఉండగా ఇప్పటికి 3713 మంది వివరాలు సర్వే ద్వారా యాప్‌లో నమోదు చేయగా, బ్యాలన్స్ సర్వే పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి.కృష్ణమోహన్, కార్యదర్శి శ్రీనివాస్ సిబ్బంది బాబ్జీ, షమ్మి, లోవరాజు అర్జున్ పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల్లో
# కూటమి హవా

**- అభినందనలు తెలిపిన పాలూరి సత్యానందం**



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** ఉభయ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ గెలుపు అభినందనలు తెలిపిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల్లో కూటమి హవా ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల్లో వార్ వన్ సైడ్ లా కూటమి హవా కనిపిస్తోందని గెలుపొందిన వారికి పాలూరి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల పట్టబద్రుల శాసనమండలి ఎన్నికల్లో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ అత్యధిక మెజార్టీతో గెలిచారని ఇప్పటికే ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్దానంలో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఘనవిజయం సాధించారు. ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ స్దానంలో గాదె శ్రీనివాసులనాయుడు విజయం సాధించారని గెలిచిన వారందరికీ పాలూరి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అద్యక్షులు సంపత్తి కనకేశ్వరావు, రాష్ట్రయువమోర్చ అధికార ప్రతినిధి పాలూరి జయప్రకాష్ నారాయణ, జిల్లా నాయకులు గొల్ల కోటి వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బల్లా మూలాస్వామి, సూరంపూడి సాయిప్రకాష్ తదితరులు హర్షం వ్యక్తం చేసినవారిలో ఉన్నారు.

# పట్టభద్రుల ఎన్నికలలో ఘన విజయం

**- ఎన్డీఏ కూటమికి జయం - ఇది సమిష్టి విజయం**
**- ఇదే స్ఫూర్తి కొనసాగిద్దాం - ఎన్డీఏ కూటమి పాలన పట్ల అన్ని వర్గాల్లో సంతృప్తి - పేరాబత్తుల గెలుపుతో రామచంద్రపురంలో విజయోత్సవ సంబరాలు**



**రామచంద్రపురం నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్:** ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి పార్టీ బలపరిచిన అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ భారీ మెజార్టీతో విజయం సాధించడంతో రామచంద్రపురంలో విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రాతినిధ్యం వహిస్తున్న రామచంద్రపురం నియోజవర్గంలో మంత్రి సుభాష్ తండ్రి సత్యం మరియు కూటమి నాయకుల ఆధ్వర్యంలో స్థానిక రాజగోపాల్ సెంటర్లో ఆనందోత్సవాల మధ్య కేక్ కట్ చేసి విజయోత్సవ సంబరాలు చేశారు. అలానే పెద్ద ఎత్తున బాణా సంచా కాల్చారు. ఎమ్మెల్సీగా పేరాబత్తుల రాజశేఖర్ విజయానికి అలుపెరగని కృషి చేసిన మంత్రి సుభాష్ కు, ఎంపీ, ఎమ్మెల్యేలకు, ప్రజా ప్రతినిధులకు ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ విద్యావంతులైన పట్టభద్రులు కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమం చూసి కూటమి అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించారని ప్రశంసించారు. అటు ఉమ్మడి కృష్ణ -గుంటూరు లోనూ, ఇటు ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల్లోనూ కూటమి అభ్యర్థుల భారీ విజయం చారిత్రాత్మకమన్నారు. ఈ విజయం పట్టభద్రులదేనని, రాష్ట్ర అభివృద్ధిని ఆకాంక్షిస్తూ, కూటమి ప్రభుత్వాన్ని బలపరుస్తూ చారిత్రాత్మకమైన తీర్పు ఇచ్చారని కొనియాడారు. ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ కు భారీ మెజార్టీ అందించి విద్యావంతులంతా కూటమి ప్రభుత్వ పక్షాన ఉన్నారని మరోసారి రుజువు చేశారన్నారు. సమర్ధుడైన పేరాబత్తులను మండలికి ఎమ్మెల్సీగా ఎన్నిక చేసి కూటమి ప్రభుత్వానికి తమ సంపూర్ణ మద్దతు తెలియజేసిన పట్టభద్రులకు, గెలుపుకు కృషి చేసిన కూటమి నాయకులకు సత్యం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, బిజెపి నాయకులు కర్రి చిట్టిబాబులు మాట్లాడుతూ ఇది సమిష్టి విజయమని ఇదే స్ఫూర్తిని రానున్న స్థానిక ఎన్నికల్లోను ఐక్యంగా కొనసాగిద్దామన్నారు. రామచంద్రపురం నియోజవర్గం నుంచి అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా కృషిచేసిన మంత్రి సుభాష్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ విజయోత్సవ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కూటమి నాయక ులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

## పేరాబత్తుల గెలుపు ప్రజా విజయం

**- విజయానికి కృషిచేసిన బీజేపీ, జనసేన, టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు**
**- ఎమ్మెల్యే వేగుళ్ళ**



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల కూటమి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గా పోటీచేసిన పేరాబత్తుల రాజశేఖరం అత్యధిక మెజారిటీతో గెలుపొందటం ముమ్మాటికి ప్రజా విజయం అని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. ఎ.పి అసెంబ్లి సమావేశాలలో ఉన్న ఆయన మంగళవారం అమరావతి నుండి మీడియాతో ఫోన్లో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం పై ప్రజలకున్న నమ్మకం, విశ్వాసానికి నిదర్శనం పేరాబత్తుల గెలుపన్నారు. పట్టభద్రుల నమ్మకాన్ని పేరాబత్తుల రాజశేఖరం నిలబెట్టుకుంటారన్నారు. ప్రజాసమస్యల పరిష్కారానికి ఆయన అంకితభావంతో పని చేస్తారన్నారు. పేరాబత్తుల విజయానికి కృషిచేసిన బీజేపీ, జనసేన, టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు పేరుపేరునా ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలియజేశారు.

## కొత్తపేటలో టీడీపీ నేతలు
# విజయోత్సవ సంబరాలు

**- పేరాబత్తులకు శుభాకాంక్షలు తెలిపిన కూటమి నేతలు**





**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** ఉభయ గోదావరి జిల్లాలు పట్టబుద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ అఖండ విజయానికి కొత్తపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో పనిచేసిన పార్టీ శ్రేణులు అందరికీ అభినందనలు తెలియజేస్తూ పేరాబత్తుల విజయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కొత్తపేటలో టీడీపీ నేతలు విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు స్వీట్లు పెంచారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు కంఠంశెట్టి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి బూసి భాస్కరరావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం, రాష్ట్ర టిడిపి ఎస్సీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి బీర ఇసాక్,జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి కొత్తపేట గ్రామ టిడిపి అధ్యక్షుడు వాసంశెట్టి సత్యనారాయణ, మండల తెలుగు రైతు అధ్యక్షుడు చోడపనీడి భాస్కరరావు ఎస్సీ సర్ కార్యదర్శి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు తమ్మన సాయి ప్రసాద్,దూనబోయిన ప్రదీప్ కుమార్, ఎలిశెట్టి ప్రభాకర్, కడలి బీమా, కుడుపూడి శ్రీనివాస్, అన్యం మునేశ్వరరావు, వరగన రాంబాబు, కంచర్ల గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

# తాపేశ్వరంలో ఉచిత వైద్య శిబిరం

**- అమ్మ భగవాన్ సేవాసమితి, నారాయణరెడ్డి పివిఆర్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో...**



**మండపేట మండలం, విశ్వం వాయిస్ న్యూస్:** మండపేట మండలం తాపేశ్వరం రాజేశ్వరి కళ్యాణ మండపం నందు మంగళవా రం ఉచిత వైద్య శిబిరం మండపేట అమ్మభగ వాన్ మానవ సేవ సమితి సభ్యులు, నారా యణరెడ్డి పీవీఆర్ హాస్పిటల్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహించారు. ఇందు లో భాగంగా తాపేశ్వరం పరిసర ప్రాంతాల నుండి పలువురు అధిక సంఖ్యలో విచ్చేసి వైద్య సేవలు పొందారు. పలువురికి ఈసీజీ, 2 ఏకో, ఎక్స్రే, బిపి, షుగర్ వంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రసాద్, డాక్టర్ మాధురి, బోడా చిరంజీవిరావు, బోడా నానాజీ, చారుగళ్ళ జిమ్మీ, బోడా సుజాత, ముత్యం విజయ, నిడదవోలు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినులకు ప్రోత్సాహక పోటీలు

**- ఉత్సాహంగా పాల్గొన్న పలు విద్యా సంస్థల మహిళలు**
**- టౌన్ పోలీసు వారి ఆధ్వర్యంలో పోటీలు**



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** మహిళా దినోత్సవం పురస్కరించుకొని మండపేట టౌన్ సీఐ దారం సురేష్, ఎస్సై హరికోటి శాస్త్రి ఆధ్వర్యంలో మండపేట పట్టణంలో గల పలు విద్యాసంస్థలలో ఆరో తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు గల మహిళా విద్యార్థినిలకు మంగళవారం స్థానిక సెంటెన్స్ స్కూల్ నందు వ్యాసరచన పోటీలు, ఉపన్యాస, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 11 విద్యాసంస్థల నుండి 186 మంది పాల్గొన్నారని ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో గెలుపొందిన విద్యార్థినిలకు ఈ నెల 8వ తారీఖున మహిళా దినోత్సవం సందర్భంగా ప్రశంసా పత్రాలను, నగదును బహుమతిగా అందజేయినట్లు తెలిపారు.


## నూకాంబికా అమ్మవారికి
# పావు కిలో వెండి అందజేత



**ఆలమూరు (కోనసీమ), విశ్వం వాయిస్ న్యూస్:** మండలంలోని చింతలూరు శ్రీనూకాంబికా అమ్మవారికి రూపొందిస్తున్న వెండి ఆభరణాల నిమిత్తం వైజాగ్ ఈనాడు మేనేజర్ గా పనిచేస్తున్న మండల కేంద్రానికి చెందిన నెక్కంటి శ్రీనివాసులు, పద్మావతి దంపతులు పావుకిలో వెండిని మంగళవారం కానుకగా అందజేశారు. అమ్మవారి రజత ఆభరణాల రూపకల్పనలో ఈ వెండిని వినియోగించనున్నట్లు గ్రామ మహిళలు ఆలయ ఈవో యు.వీర్రాజు చౌదరి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గన్ని చిన్నబ్బు, మహిళలు పాల్గొన్నారు.

## జనసేన ఆవిర్భావ సభను
# విజయవంతం చేయండి

**- 14న జరిగే సభకు నియోజవర్గం నుంచి అధిక సంఖ్యలో తరలిరండి**
**- కొత్తపేట నియోజకవర్గం పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ పిలుపు**





**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభ ను విజయవంతం చేయడానికి కొత్తపేట నియోజక వర్గం నుంచి అధిక సంఖ్యలో పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తరలి వెళ్లాలని కొత్తపేట నియోజక వర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్, ఆవిర్భావ సభ నియోజకవర్గ పరిశీలకురాలు సుంకర కృష్ణవేణి, చాగంటి మురళీ పిలుపునిచ్చారు. కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ కార్యకర్తల సమావేశం కొత్తపేట కాపు కళ్యాణ మండపంలో జరిగింది. సమావేశంలో బండారు శ్రీనివాస్ ప్రసంగించారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో కొత్తపేట నియోజకవర్గం జనసేన పార్టీకి బలమైన నియోజకవర్గంగా గుర్తింపు పొందిందని ఈ గుర్తింపును నిజం చేస్తూ అత్యధిక సంఖ్యలో కార్యకర్తలు నాయకులు పిఠాపురంలో ఈనెల 14న జరిగే ఆవిర్భావ సభలో పాల్గొని కొత్తపేట నియోజకవర్గ సత్తాను నిరూపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. సభకు తరలి వెళ్లే సమయంలోను సభలోను సమన్వయంతో వ్యవహరించి సభను విజయవంతం చేయడానికి పార్టీ కార్యకర్తలు నడుం బిగించాలని ఆయన కోరారు. నియోజకవర్గంలోని ప్రతీ గ్రామం నుంచి అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు అభిమానులు తరలిరావాలని పిలుపు నిచ్చారు.

**కష్టపడి పని చేసే ప్రతీ కార్యకర్తకు గుర్తింపు**

కొత్తపేట నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతంగా ఉందని కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు లభిస్తుందని కొత్తపేట నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ అన్నారు. కుటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తర్వాత గ్రామస్థాయిలో ఉన్న చిన్న చిన్న సమస్యలను పరిష్కరించడానికి స్థానిక టిడిపి నాయకులతో సమీక్ష నిర్వహించి ప్రతి కార్యకర్తకు గుర్తింపు లభించేలా తాను కృషి చేస్తానని బండారు శ్రీనివాస్ అన్నారు. ఈ సమావేశంలో కొత్తపేట, రావులపాలెం, ఆత్రేయపురం, ఆలమూరు మండలాల పార్టీ అధ్యక్షులు కంఠంశెట్టి చంటి, తోట స్వామి, చేకూరి కృష్ణంరాజు, సూరపురెడ్డి సత్య, జనసేన పార్టీ నాయకులు వేలాది రామకృష్ణ, సంగీత సుభాష్, సలాది జయప్రకాష్ నారాయణ గారపాటి శ్రీనివాస్ చౌదరి, బొక్కా ఆదినారాయణ, దొంగ సుబ్బారావు, తోట వెంకటేశ్వర్లు, పల్లికొండ సుధీర్, లంక వరప్రసాద్, కొత్తపల్లి నగేష్, పడాల అమ్మిరాజు, చింతపల్లి సత్తిపండుతోపాటు నాయకులు కార్యకర్తలు వీర మహిళలు అభిమానులు పాల్గొన్నారు.



## రసాయన రహిత ఆహారంతోనే ఆరోగ్యం

**ఆలమూరు (కోనసీమ), విశ్వం వాయిస్ న్యూస్:** పురుగుమందులు, రసాయన ఎరువులు లేకుండా ప్రకృతి సిద్ధంగా పండించిన ఆహారోత్పత్తులతో ఆరోగ్యం పదిలంగా ఉంటుందని, రోగాలు లేని జీవితాన్ని ఆనందించవచ్చని ఆంధ్రప్రదేశ్ ప్రకృతి వ్యవసాయ విభాగం ప్రతినిధులు అన్నారు. మంగళవారం మండలంలోని నర్సిపూడిలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం, ఉత్పత్తుల ప్రదర్శన, విక్రయాలు వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల ప్రకృతి వ్యవసాయ ప్రతినిధి ఎల్ఎన్ఎఫ్ కర్రా సూర్యప్రకాష్, ఎం.శ్రీనివాస్, తోరాటి నాగమహేశ్వరరావు, నాగబాబు, నాగసూర్యావతి, కె.జ్యోతి, రేలంగి రాజ్యం, జిల్లా మోడల్ మేకర్స్ పి.మంజుల, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## మోడల్ ప్రయిమరీ స్కూల్‌గా మార్చాలని విజ్ఞప్తి

**మండపేట, విశ్వం వాయిస్ న్యూస్:** పట్టణంలోని శ్రీ పటేల్ మున్సిపల్ ప్రయిమరీ పాఠశాలను మోడల్ ప్రయిమరీ స్కూల్ గా అప్ గ్రేడ్ చేయాలని స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చింతల జయమణి, టిడిపి నియోజక వర్గ ఉపాధ్యక్షుడు చింతల శ్రీనివాస్, 23వ వార్డు టీడీపీ ఇన్ చార్జి బొడ్డు రామకృష్ణ, 24వ వార్డు టిడిపి ఇన్‌ఛార్జి కడియాల వెంకట లక్ష్మిలు విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఈ రెండు వార్డుల పరిధిలో ఉన్న పటేల్ స్కూల్లో ఎస్ఎంసీ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం బి.సుబ్బాయమ్మ, ఉపాధ్యాయురాలు ఎ.కావేరీలతో కలిసి పాఠశాల అభివృద్ధిపై చర్చించారు. ఇప్పటి వరకు 1, 2 తరగతులకే పరిమితంగా ఉన్న పాఠశాలను మోడల్ ప్రయిమరీ స్కూల్‌గా అప్ గ్రేడ్ చేసి 3,4,5 తరగతులు ప్రవేశ పెట్టాలని కోరారు.


విశ్వవాయిస్
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

కాకినాడ జిల్లా ఎడిషన్

బుధవారం 5/ మార్చి/2025
www.viswamvoice.com






### వరుపుల రాజా ద్వితీయ వర్ధంతి సందర్భంగా
## ఆసుపత్రిలో పండ్లు.. పాలు పంపిణీ



**ఏలేశ్వరం, విశ్వ వాయిస్ న్యూస్:** దివంగత నేత స్వర్గీయ వరుపుల రాజా ద్వితీయ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఏలేశ్వరం నగర టిడిపి పార్టీ కార్యాలయం నదు టిడిపి యువ నాయకులు బొదిరెడ్డి గోపి, మూది నారాయణ స్వామి ఆధ్వర్యంలో దివంగత వరుపులరాజా చిత్రపటాని పూలమాలలు వేసి ఘనంగా వాళులర్పించారు. అనంతరం ఏలేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి బుజ్జి, బొదిరెడ్డి గోపీ, టిడిపి నాయకులు, రోగులకు పండ్లు పలు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు గోపి తదితరులు మాట్లాడుతూ దివంగత నేత స్వర్గీయ పరుపులు రాజాతో తమ అనుభవాలను గుర్తు చేసుకున్నారు. వరుపుల రాజా వైద్యం, విద్య, పట్ల నియోజకవర్గ ప్రజలకు ఎన్నో సేవలు చేశారని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు సూతి బూరయ్య, బుద్ధ ఈశ్వరరావు, జ్యోతుల పెదబాబు, పలివెల శ్రీనివాస్, జగటాపు సూరిబాబు, అరకు రాజు,ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు వాగు రవి, జొన్నాడ వీరబాబు, కోనాల వెంకటరమణ ఎండగుడి నాగబాబు, పలువురు టీడీపీ నాయకులు వరుపుల రాజా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఓఎన్జిసి టెర్మినల్ వద్ద
# రెండవరోజు ధర్నాకి దిగిన కూటమి నాయకులు, గ్రామస్థులు

**- మిగిలిన ఉద్యోగాలు ఇచ్చేవరకు విరమించేది లేదు - అల్టిమేటం జారీచేసిన ఓడలరేవు కూటమి నాయకులు, గ్రామస్తులు**



**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్:** అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం ఓడలరేవు గ్రామం నుంచి కొన్నేళ్లుగా వేల కోట్ల రూపాయల సహజ సంపద తరలించుకుపోతూ గ్రామంలో ఉన్న నిరుద్యోగ యువతకు ఏమాత్రం ఉపాధి అవకాశాలు కల్పించకుండా చేయడం దారుణమని ఆ గ్రామస్తులు మండిపడ్డారు.. ఓడలరేవు ఓఎన్జీసీ కొత్త టెర్మినల్ నిర్మాణ పనుల్లో కాంట్రాక్టు సంస్థల్లో స్థానికులకే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలంటూ టెర్మినల్ ముందు టెంట్ వేసి ఆందోళన బాట పట్టారు. ఈ నిరసన మంగళవారం నాటికి రెండో రోజుకు చేరు కుంది. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఓఎన్జీసీ న్యూటెర్మినల్ నిర్మాణ పనుల్లో ప్రధాన కాంట్రాక్టు సంస్థ అయిన టాటాకు సబ్ కాంట్రాక్టుగా భాగస్వామ్యం దక్కించుకున్న ప్రోమోటెక్ కంపెనీలో స్థానిక నిరుద్యోగులకు, నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చిందని, అయితే ఇప్పుడు ఆమాట తప్పి కేవలం గ్రామంలో 18 మందికి మాత్రమే ఉద్యోగ అవకాశం కల్పించి చేతులు దులుపుకుందని మండిపడ్డారు. అదేవిధంగా నియోజకవర్గంలోని యువతకు అవకాశం కల్పించాలని తాము డిమాండ్ చేశామని, దీని కోసం 65 పోస్టులు ఇస్తానని స్థానిక ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు సమక్షంలో హామీ ఇచ్చారని తెలిపారు. అయితే ఆమాట తప్పి కేవలం 18 పోస్టులు ఇచ్చి చేతులు దులుపుకున్నారని, పోస్టులన్నీ కంపెనీలో సొంతంగా ఎవ్వ రికీ చెప్పాపెట్టకుండా తాము ఇచ్చిన అర్హులైన జాబితాను పక్కన పెట్టి తమ ఇష్టానుసారంగా పోస్టులు నింపుకుందని ఆరోపించారు. గ్రామంలో ఎన్నో ఆశలతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కోసం ఎదురు చూస్తున్న యువకులు కంపెనీ నిర్వాకంతో తీవ్ర నిరాశకు గురయ్యి మనో వేదనకు గురవుతున్నారని మండిపడ్డారు. వెంటనే ప్రూమోటెక్ కంపెనీ స్థానిక యువతకు పెద్దపీట వేసి, అదేవిధంగా ఆతరువాత నియోజక వర్గంలో ఉన్న అర్హులైన యువతకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. లేకపోతే తమ ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని, అవసరమైతే కంపెనీ కార్యకలాపాలను స్తంభింపచేస్తామని హెచ్చ రించారు. ఇదిలా ఉంటే ఆందోళన కారుల వద్దకు అమలాపురం రూరల్ సీఐ ప్రశాంత్‌కుమార్ వచ్చి చర్చలు జరిపారు. ఈ సందర్భంగా గ్రామంలో తాము చేస్తున్న నిరసనకు వ్యతిరేకంగా కొందరు ఉద్దేశ్యపూర్వకంగా దుష్ప్రచారం చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని సీఐ ప్రశాంత్‌కుమార్ ను గ్రామస్తులు కోరారు...అయితే మరోపక్క సోమవారం ఉదయం పక్కనే మృతదేహం ఉన్న మానవత్వం లేకుండా టెంట్ వేసి దర్నాకి కూర్చోవడం, మృతిని బంధువులే వెళ్లి గట్టిగా చెప్పేవరకు వెళ్లకపో వడం వలన మృతుని కుటుంబ సభ్యుల మనోభావాలు దెబ్బతిన్నాయని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేసారు. మంగళవారం నిర్వహించిన నిరసన కార్యక్రమానికి రాష్ట్ర క్షత్రియ కార్పోరేషన్ డ్కెరెక్టర్, మండల టీడీపీ అధ్యక్షులు దెందుకూరి సత్తిబాబురాజు, టీడీపీ నాయకుడు మంతెన సురేష్ రాజు, బళ్ల సత్యనారాయణ, జనసేన నాయకులు గుర్రం కృష్ణ, కటికదల బాబి, తదితరులు తమ సంఘీభావం తెలిపారు. ఈ నిరసనలో కొల్లు విష్ణుమూర్తి, నాతి లెనిన్‌బాబు, మందపాటి రామకృష్ణ, పెమ్మాని వెంకట రామారావు, గుండుమేను శ్రీనివాసరావు, కొప్పాడి రామకృష్ణా రావు, కామాడి గంగాభవాని, పెనుపోతు రామకృష్ణ, పెచ్చేట్టి రామకృష్ణ, రేకాడి శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

## 24వ డివిజన్ కమ్యూనిటీహాల్‌పై జిల్లా కలెక్టర్‌ని కలిసిన భద్రం మాస్టర్




**కాకినాడ (జగన్నాథపురం), విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా కలెక్టర్ ని దళిత గిరిజన బీసీ ముస్లిం క్రైస్తవ ఐక్యవేదిక సభ్యులు కలిసి జగన్నాథపురం, ఘాటీ సెంటర్, 24 వ డివిజన్ బాపూజీ నగర్ నందు నగరపాలక సంస్థ సాధారణ నిధులతో నిర్మాణం చేసిన కమ్యూనిటీ హాల్ ప్రజలకు అందుబాటులోకి వచ్చేవిధంగా సహాయం చేయమని . నిర్మాణం జరిగి రెండు సంవత్సరాలు అయినప్పటికీ ఆ ప్రాంత ప్రజలకు అందుబాటులో లేకపోవడం అందుకు కారణం కాంట్రాక్టర్ కమ్యూనిటీ హాల్కుతాళం వేయటమే. సదరు కాంట్రాక్టర్ ని కమ్యూనిటీ హాల్ తాళాలు తెరవమని అడిగితే నాకు ఇంకా ఎటువంటి బిల్లులు రాలేదు. బిల్లులు మంజూరు అయితే గాని తాళాలు ఇచ్చే పరిస్థితి లేదు. బిల్లులు మంజూరు అయిన తర్వాత తాళాలు నగరపాలక సంస్థ అధికారులకు అప్పచెప్తాను అని చెప్పడంతో జిల్లా కలెక్టర్ ని కమ్యూనిటీ హాల్ బిల్లుల మంజూరు విషయమై కలవడం జరిగింది. వారు అందుకు స్పందించి బిల్లులు మంజూరు చేసి త్వరలో సదరు కమ్యూనిటీ హాల్ ఆ ప్రాంత ప్రజలకు ఉపయోగించేలా చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో దళిత గిరిజన బీసీ ముస్లిం క్రైస్తవ అధ్యక్షులు డి .భద్రం మాస్టారు జాయింట్ సెక్రటరీ షేక్ ఇస్మాయిల్ పాల్గొన్నారు.

## పటేల్ స్కూల్‌ను మోడల్ ప్రైమరీ స్కూల్‌గా మార్చాలి

**మండపేట (కోనసీమ), విశ్వం వాయిస్ న్యూస్:** మండపేట పట్టణంలోని శ్రీ పటేల్ మున్సిపల్ ప్రైమరీ పాఠశాలను మోడల్ ప్రైమరీ స్కూల్ గా అప్ గ్రేడ్ చేయాలని స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చింతల జయమణి, టీడీపీ నియోజక వర్గ ఉపాధ్యక్షుడు చింతల శ్రీనివాస్, 23వ వార్డు టీడీపీ ఇన్ చార్జి బడ్డు రామకఅష్ణ, 24వ వార్డు టీడీపీ ఇన్ చార్జి కడియాల వెంకటలక్ష్మిలు కోరారు. మంగళవారం ఈ రెండు వార్డుల పరిధిలో ఉన్న పటేల్ స్కూల్లో ఎస్ఎంసీ సభ్యుల సమావేశం జరిగింది. ఉపాధ్యాయురాలు ఏ.కావేరీలతో కలిసి పాఠశాల అభివద్ధిపై చర్చించారు.

# వరుపుల రాజా స్మృత్యర్థం పలు సామాజిక సేవలు



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మాజీ ఇంఛార్జి, దివంగత నేత వరుపుల రాజా ద్వితీయ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన స్మృత్యర్థం నియోజకవర్గం వ్యాప్తంగా మంగళవారం వర్ధంతి వేడుకలను, పలు సామాజిక, సంఘ సేవా కార్యక్రమాలను నిర్వహించారు. నియోజకవర్గంలోని ఏలేశ్వరం, ప్రత్తిపాడు, శంఖవరం, రౌతులపూడి మండలాల్లో ఏ గ్రామానికి ఆ గ్రామంలో వరుపుల రాజా చిత్రపటాలు, విగ్రహాలను పూల మాలలతో అలంకరించి, ఘన నివాళులను అర్పించారు. ఆయన దివ్య స్మృతికి అంజలి ఘటించారు. ఆయన నియోజకవర్గం ప్రజలకు చేసిన వివిధ సేవలను గుర్తు చేసుకున్నారు. ప్రత్తిపాడు, శంఖవరం, రౌతులపూడి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లోని రోగులకు పండ్లు రొట్టెలను తెలుగు దేశం పార్టీ నాయకులు పంపిణీ చేశారు. ప్రత్తిపాడు తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు అమరాది వెంకట్రావు నేతృత్వంలో స్థానిక ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలోనూ, ఏలేశ్వరం మండలాధ్యక్షుడు గొల్లపల్లి నరసింహం (బుజ్జి) నేతృత్వంలో స్థానిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలోను, నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పర్వత సురేష్ నేతృత్వంలో శంఖవరంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనూ, జిల్లా తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు పైలా సాంబశివరావు నేతృత్వంలో రౌతులపూడిలోని సామాజిక ఆరోగ్య కేంద్రం (ప్రజా వైద్యశాల)లోనూ రోగులు అందరకూ వారి ఆరోగ్యం మెరుగు పడాలని కాంక్షిస్తూ పండ్లు, రొట్టెలను పంపిణీ చేసారు. అంతే కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టి.ఎన్.టి.యు.సి. ఉపాధ్యక్షుడు వెన్నా ఈశ్వరుడు (శివ) నేతృత్వంలో శంఖవరం మండలం కత్తిపూడిలోని శ్రీ రాజా వాత్స్యాయ మహారాణి బుచ్చి సీతయ్యమ్మ ధర్మ సత్రంలో ఆవరణలో గుండె, కంటి మెగా ఉచిత ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఉదయం 9 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకూ నిర్వహించిన ఈ మెగా ఫ్రీ హార్ట్, ఐ చెకప్ స్పెషల్ క్యాంప్‌లో పిఠాపురం సి.ఎమ్.సి. ఆస్పత్రి వైద్యుల బృందం ఉచితంగా కంటి వైద్య పరీక్షలను చేసి రోగ నిర్ధారణ చేసింది. కాకినాడ ట్రస్ట్, రాఘవ ఆస్పత్రుల ప్రముఖ వైద్య నిపుణుల బృందాలు ఉచితంగా గుండె, 2డి ఎకో, ఈ.సి.జి., షుగర్, బి.పి. పరీక్షలను ఉచితంగా చేసి రోగ నిర్ధారణ చేసాయి. శిబిరం మొత్తం మీద 550 మందికి వైద్య పరీక్షలు చేసి, వీరిలో 16 మందిని మెరుగైన వైద్య సహాయాన్ని పొందాలని సూచిస్తూ పెద్దాస్పత్రులకు సిఫారసు చేసారు. వీరు అందరికీ అవసరమైన మేరకు మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో విజయవాడ డివిజినల్ రైల్వే వినియోగదారుల సంప్రదింపుల సంఘం సభ్యుడు గొర్లి నాగేశ్వరరావు, పూర్వపు ఉభయ గోదావరి జిల్లాల జనసేన పార్టీ కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు, జిల్లా జనసేన ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యులు కరణం సుబ్రహ్మణ్యం, జిల్లా టెలికం అడ్వైజరీ బోర్డు సభ్యుడు మేకల కృష్ణ, నియోజవర్గం తెలుగు యువత అధ్యక్షుడు కీర్తి సుభాష్, శంఖవరం మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు బద్ది రామారావు, కార్యదర్శి ఉల్లి వీరభద్ర రావు, మండల జనసేన పార్టీ అధ్యక్షుడు గాబు సుభాష్, ఉపాధ్యక్షుడు తలపంటి అప్పారావు (బుజ్జి), శంఖవరం మండల మాజీ వైస్ఎంపీపీ. బొమ్మిడి సత్యనారాయణ, గౌరంపేట మాజీ సర్పంచ్ పాకల శివప్రసాదరావు, జనసేన నాయకులు ఇందన సత్తివీర్రాజు తదితర పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాలపై తల్లులకు అవగాహనా సదస్సు

**- ప్రతీరోజు అన్నానికి బదులుగా చిరుధాన్యాలు తినడం సురక్షితం**





**రాయవరం మండలం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాయవరం గ్రామంలో ఆధ్వర్యంలో తల్లులకు చిరు ధాన్యాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. తల్లులు ఆరోగ్యంగా ఉంటే ఆనందంగా ఉంటారని తెలియజేసారు. చిరుధాన్యాలు గూర్చి వివరిస్తూ రాగులు, గంట్లు, జొన్నలు, సజ్జలు, ఊదాలు, సామలు, కొర్రలు, అండ్రుకొర్రలు మొదలగునవి చిరుధాన్యాలుకు చెందినవి అని, అందుకె రోజు చిరుధాన్యమ్ తినడం వలన జీర్ణశయం మెరుగుపడుతుంది. ప్రోటీన్, ఫైబెర్, కాలిషియం అధికంగా ఉంటుందని అన్నారు.అలానే వాటిలో వివిధ రకాల విటమిన్లు ఖనిజాలు ఉంటాయని తెలిపారు.హెల్త్ ఎడ్యుకేటర్ సరోజినీ మాట్లాడుతూ ఉప్పు, పంచదార, మైదా, బియ్యం,నూనె ఎక్కువగా తినకూడని ఆహారం తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుతున్న వివేకానంద విద్యార్థులు..

**రాజోలు (కోనసీమ), విశ్వం వాయిస్ న్యూస్:** మలికిపురం మండలం విశ్వేశ్వరాయపురం లోని వివేకానంద ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాల లో 7, 9 తరగతులు చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు మానవత్వం చాటారు. వారు కిడ్డీ బ్యాంక్ లో దాచుకున్న డబ్బులతో అనాథ వృద్ధులకు భోజనం ఏర్పాటు చేశారు. సుమారు 5000 రూపాయలు వెచ్చించి చేపల పులుసు, స్వీట్ , అరటిపండు, మూడురకాల కూరలతో మంచి భోజనం స్వయంగా వడ్డించి అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఇటువంటి సహాయం చేయుటకు ముందుకు వచ్చిన విద్యార్థులను పాఠశాల కరెస్పాండంట్ పి.వి.వి.వర ప్రసాద్ అభినందించారు. ప్రతీ నెలా 4 రోజులు ఈ కార్యక్రమం జరుగుతుందని ప్రసాద్ తెలిపారు. మిగిలిన తరగతుల విద్యార్థులు కూడా రానున్న రోజుల్లో అనాథ వృద్ధులకు భోజనాలను ఏర్పాటు చేయనున్నారని, వీరిని ఆదర్శంగా తీసుకొని వృద్ధులకు సహాయం చేయుటకు మిగిలిన వారు ముందుకు రావాలని ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.లక్ష్మీ సునీత, సూర్యనారాయణ, 7,9 తరగతుల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పేరాబత్తుల విజయం పట్ల హర్షం వ్యక్తం చేసిన నీరుకొండ వీరన్న చౌదరి



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** ఉభయగోదావరి జిల్లా పట్టభద్రుల కూటమి అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖర్ విజయం పట్ల రాజానగరం నియోజకవర్గం ఇంచార్జ్ నీరుకొండ వీరన్న చౌదరి హర్షం వ్యక్తం చేశారు. ఇంతటి ఘనవిజయానికి కృషి చేసిన కూటమి నాయకులకు, నియోజకవర్గం ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో సీతానగరం మండల అధ్యక్షురాలు రాపాక వెంకటలక్ష్మి, కోరుకొండ మండల అధ్యక్షులు ఆడపా సుధీర్, రాజానగరం మండల అధ్యక్షులు ఆళ్ళ శివ నాగరాజు, తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## శ్రీఅభయాంజనేయ స్వామి ఆలయంలో విశేష పూజలు - పులిహోర ప్రసాద వితరణ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక శివజ్యోతి థియేటర్ చైతన్య టాక్సీ స్టాండ్ వద్ద ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం ఆలయ పురోహితులు లక్ష్మణరావు శర్మ, కుమారుడు పవన్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామివారికి తమలపాకులతో విశేష పూజలు,అభిషేకం తదితర పూజలు చేశారు. ప్రతి మంగళవారం శ్రీ అభయాంజనేయస్వామి ఆలయంలో స్వామివారికి విశేషపూజలు అభిషేకాలు చేస్తుండడంతో భక్తులు,నగర ప్రముఖులు పెద్ద సంఖ్యలో విచ్చేసి దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరిస్తున్నారు. ఈ సందర్భంగా కవిత క్యాంటిన్ చంద్రప్రకాష్ చే భక్తులకు పులిహోర ప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎం.కృష్ణమాచార్యులు,వీరపండు, వెంకటరమణ వీరభద్రరావు,ఆనంద్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా నగర నాయిబ్రాహ్మణ సేవా సంఘం
# నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

**సంఘ అభివృద్ధికి కృషి చేస్తాం- సంక్షేమం దిశగా నూతన కమిటి సహకారం**
**నూతన అధ్యక్షుడిగా కందికొండ అనంతరావు,సెక్రటరీ రాజన్న సత్తిరాజు**





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక అన్నపూర్ణమ్మపేట నాయి బ్రహ్మణ రామ భవనంలో మంగళవారం ఉదయం రాజమండ్రి నగర నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన పాలక మండలి కమిటి ప్రమాణ స్వీకార మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా ఎన్నికల అడహాక్ కమిటీ చైర్మన్ తూర్పుగోదావరి జిల్లా సేవా సంఘం అధ్యక్షులు చిట్టాబత్తుల నాగబాబు అధ్యక్షతన కార్యక్రమంలో కమిటీని పెద్దల సహకారంతో ఎన్నిక ఏకగ్రీవం చేయడం జరిగింది. అనంతరం కమిటి సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. నగర నాయీ బ్రాహ్మణ సంఘ నూతన అధ్యక్షుడు కందికొండ అనంతరావు,సెక్రటరీ రాజన్న సత్తిరాజు, కోశాధికారి ముక్కాల సందీప్, వైస్ ప్రెసిడెంట్, కారాసు శ్రీనివాస్, చిట్టబత్తుల వర బాబు,, జాయింట్ సెక్రెటరీ యానాపు మధులను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చిట్టాబత్తుల నాగబాబు వీరిని సభ వేదిక పైకి ఆహ్వానించి వీరిని ప్రకటించడం జరిగింది.ముఖ్య అధితులుగా రాలి పైడిరాజు,ముంగండి సూర్యనారాయణ, కొండేటి కనక లింగేశ్వర రావు,ముచ్చుపల్లి రాజేశ్వరరావు, ఉప్పాడ అప్పలరాజు, యానాపు యేసు, కందికొండ సూర్య నారాయణ, పట్నాల సత్యనారాయణ, పులకుర్తి చంద్రశేఖర్, చిట్టాబత్తుల మోహన్, ఇంజీరపు శ్రీను, సుంద రపల్లి సత్యనారాయణ, బలగం కిరణ్ ఆసేపు సత్యనారాయణ, బర్లి రాము పాల్గొన్నారు.అనంతరం కమిటి సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించి వీరికి భాద్యతలు అప్పగించడం జరిగింది. నాగబాబు మాట్లాడుతూ మన పూర్వీకులను సంఘ బాగోగులు చూసుకుంటూ ప్రతి సభ్యునికి ఏ ఆపద వచ్చిన వెళుతూ అనేక కార్యక్రమాలు చేసుకుంటూ సంఘ అభివృద్ధికి తోడ్పడుతూ ఇప్పటివరకు సంఘాన్ని నడుపుకుంటూ వచ్చాం, పేట సంఘాల పెద్దలు, కమిటి సహకారంతో ఎన్నికలు ఏకగ్రీవం కావడానికి సుముఖత వ్యక్తం చేయడం తో సజావుగా సాగింది అని,రాబోయే రోజుల్లో నూతన పాలకమండలి మరింత సంక్షేమాన్ని చేసుకుంటూ ముందుకు సాగాలని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరావు మాట్లాడుతూ నాకు ఈ పదవి అవకాశం రెండవసారి నన్ను నా కమిటి నీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యాను,నా జాతి అభివృద్ధికి నా శక్తి మేరకు ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు కొరకు కృషి చేస్తానని, నా జాతి ప్రయోజనాలను కాపాడుతానని, నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడతాను అని ఆన్నారు. నూతన కమిటి కమిటి పలువురు ప్రము ఖులు పెద్దలు శాలువాలు,పూలమాలలు,కండువాలు వేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అందనాపల్లి సత్యనారాయణ, అలజంగి దేవుడు,పెండ్యాల నాగేశ్వరరావు, ముసిడిపల్లి రామ్మోహన్, రాజమండ్రి పేట సంఘ అధ్యక్షులు తాతపూడి నాని, పట్నాల అంజిబాబు, కందికొండ జగన్,పట్నాల సత్యనారాయణ, చిట్టాబత్తుల పైడిరాజు,కొరిపాటి సత్య నారాయణ, కెల్లా శ్రీను, పెండ్యాల నాగబాబు, కొరిపాటి సత్యనారాయణ, రాజమండ్రి సంఘ నాయకులు సుం దరపల్లి సత్యనారాయణ, తాడి వలస రవికుమార్, కాకినాడ జిల్లా నాయకులు అధ్యక్షులు కింతాడ సత్యనారాయణ, తగరంపూడి వాసు,కోనసీమ జిల్లా నాయకులు బైలపూడి రామకృష్ణ,పసుపులేటి శ్రీనివాసరావు, రామచంద్రపురం పట్టణ అధ్యక్షుల ముచ్చుపల్లి దుర్గారావు, కాకినాడ కొవ్వాడ శ్రీనివాసు, వడ్డాది ధరణి, వెదురు పావుము నాని, సిగటాపుల రామారావు, రాజమండ్రి సంఘ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రాజమండ్రి నగర నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఎన్నికల అడహాక్ కమిటీ చైర్మన్ తూర్పు గోదావరి జిల్లా సేవా సంఘం అధ్యక్షులు, చిట్టాబత్తుల నాగబాబు రాలి పైడిరాజు, ముంగండి సూర్య నారాయణ, కొండేటి కనక లింగేశ్వర రావు,ముచ్చుపల్లి రాజేశ్వరరావు, ఉప్పాడ అప్పలరాజు, యానాపు యేసు, కందికొండ సూర్య నారాయణ, పట్నాల సత్యనారాయణ, పులకుర్తి చంద్రశేఖర్, చిట్టాబత్తుల మోహన్, ఇంజీరపు శ్రీను, సుందరపల్లి సత్యనారాయణ, బలగం కిరణ్ ఆసేపు సత్యనారాయణ, బర్లి రాము ఆధ్వర్యంలో ది 4/3/2025 మంగళవారం ఉదయం 10:00 గంటలకు అన్నపూర్ణం పేట పెద్దవీధి నాయి బ్రాహ్మణ రామభవన కమిటీ హాల్ నందు జనరల్ బాడీ సమావేశంలో రాజమండ్రి నగర నాయి బ్రాహ్మణ సేవా సంఘ ఎన్నికల నిబంధనల ప్రకారం నామినేషన్స్ ద్వారా ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం లో నూతన అధ్యక్షులుగా కందికొండ అనంత్. ప్రధాన కార్యదర్శిగా రాజాన సత్తిబాబు. ట్రెజరర్ గా ముక్కాల సందీప్. ఉపాధ్య క్షులుగా కరాచి శ్రీను .చిట్టాబత్తుల వరబాబు. సహాయ కార్యదర్శిగా యానాపు మధు చే ప్రమాణ స్వీకారం చేయించి సంఘ బాధ్యతలు అప్పగించడం జరిగింది ఈ కార్యక్రమంలో అందనాపల్లి సత్యనారాయణ అలజంగి దేవుడు పెండ్యాల నాగేశ్వరరావు ముసిడిపల్లి రామ్మోహన్ . రాజమండ్రి పేట సంఘ. అధ్యక్షులు తాతపూడి నాని. పట్నాల అంజిబాబు. కందికొండ జగన్. పట్నాల సత్య నారాయణ. చిట్టాబత్తుల పైడిరాజు. కొరిపాటి సత్య నారా యణ. కెల్లా శ్రీను. పెండ్యాల నాగబాబు. కొరిపాటి సత్య నారాయణ. మరియు రాజమండ్రి సంఘ నాయకులు సుందరపల్లి సత్య నారాయణ (యువరాజు) తాడి వలస రవికుమార్ కాకినాడ జిల్లా నాయకులు అధ్యక్షులు కింతాడ సత్యనారాయణ తగరంపూడి వాసు కోనసీమ జిల్లా నాయకులు బైలపూడి రామకృష్ణ పసుపులేటి శ్రీనివాసరావు రామచంద్రపురం పట్టణ అధ్యక్షుల ముచ్చుపల్లి దుర్గారావు కాకినాడ కొవ్వాడ శ్రీనివాసు. వడ్డాది ధరణి. వెదురు పావులూరు నాని. సిగటాపుల రామారావు తో పాటు రాజమండ్రి సంఘ సభ్యులు భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది.

## నాయీబ్రాహ్మణ సంఘ నూతన కమిటి నీ
# అభినందించిన యానాపు యేసు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** నాయీ బ్రాహ్మణ సంఘ నూతన అధ్యక్షుడు కంది కొండ అనంతరావు, సెక్రెటరీ రాజన్న సత్తిరాజు, కోశాధికారి ముక్కాల సందీప్,వైస్ ప్రెసిడెంట్, కారాసు శ్రీనివాస్,చిట్టబత్తుల వర బాబు,, జాయింట్ సెక్రెటరీ యానాపు మధులతో కూడిన రాజమండ్రి నగర నాయీ బ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం మంగళవారం ఘనంగా జరిగింది.ది రాజమండ్రి నగర నాయీ బ్రాహ్మణ సేవా సంఘం కమిటీ హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పేట సంఘ నాయకులు అందరూ పాల్గొన్నారు. నూతన కార్యవర్గానికి సంఘ పెద్దలు అలాగే రాష్ట్ర నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ యానాపు ఏసు అభినందనలు తెలిపారు. అనంతరావు జీవితంలో మరిన్ని విజయాలు సాధించి, ఉన్నత శిఖరాలను అవరోధించి, ఉన్నత పదవులు ఎన్నో స్వీకరించి మనకుల అభివృద్ధికి నీ యొక్క బాటలో ఎన్నో మంచి కార్యక్రమాలు నిర్వహించాలని కులానికి మంచి పేరు తీసుకుని రావాలని పలువురు ఆకాం క్షించారు. అధ్యక్షుడు అనంతరావును పలువురు పూలమాలలతో ముంచెత్తారు. ఈసందర్భంగా అనంతరావు మాట్లాడుతూ మరొకసారి నాకు అలాగే మా కమిటీకి మళ్లీ ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియ జేస్తున్నట్లు తెలిపారు.సంఘ అభివృద్ధి కి కృషి చేస్తానని తెలియపరచు కుంటూ ఇప్పటివరకు ఫోన్ ద్వారా వాట్సాప్ ద్వారా ప్రత్యక్షంగా పరోక్షంగా తమ టీంకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియ జేసుకుంటున్నట్లు తెలిపారు.

# సునీల్ కుమార్ పై సస్పెన్షన్ ఎత్తివేయాలి

**- డిమాండ్ చేసిన అంబేద్కర్స్ ఇండియా మిషన్,నాయకులు**




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్** దళితుల ధైర్యం పి.వి.సునీల్ కుమార్ ఐ.పీ.ఎస్ అధికారి పై సస్పెన్షన్ ఎత్తివేయాలని అంబేద్కర్ మిషన్ ఇండియా నాయకులు, కార్యకర్తలు డిమాండ్ చేశారు. సునీల్ కుమార్ ను సస్పెండ్ చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఏఐఎం ఆధ్వర్యంలో గోకవరం బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించారు. డీజీపి రేసు నుంచి సునీల్ కుమార్ ను తప్పించేందుకే కుట్రలని వారంతా మండిపడ్డారు. రాజమండ్రి లో ఏఐమ్ జిల్లా అధ్యక్షులు దొడ్డా నాగరాజు ఆధ్వర్యంలో శాంతి యుత నిరసన జరిగింది.తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఏఐమ్ కార్యకర్తలు నివాళ్ళులర్పించారు.ఐ..స్టాండ్ విత్..పి.వి.సునీల్ కుమార్ అంటూ నాయకులు భాస్కర్, కొయ్య శేఖర్ ,కోరుకొండ నాగేంద్ర,నరేష్, నాగేంద్ర,పెరవలి పండు, సైనికులు నినదించారు. దొడ్డా నాగరాజు మాట్లాడుతూ దళిత సీనియర్ ఐపిఎస్ అధికారిపై కక్ష సాధింపు చర్యలను విరమించుకోవాలని ఎన్ డిఏ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పి.వి.సునీల్ కుమార్ కి జరుగుతున్న అన్యాయాన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారనీ,ఎన్ డిఏ కూటమి ప్రభుత్వం తీరుమార్చు కోకపోతే మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

## మోటార్ వర్కర్స్ యూనియన్
# అధ్యక్షులుగా సత్తిబాబు ఏకగ్రీవ ఎన్నిక

**- సత్తిబాబుకు పలువురు అభినందనలు**



కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్: కోరుకొండ మోటార్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులుగా కట్టా సత్తిబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం కోరుకొండ శ్రీ దేవి వెంకట మణి సాయి మోటర్ వర్కర్స్ యూనియన్ సభ్యులు కట్టాను అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో ఆయన యూనియన్ సభ్యులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా సత్తిబాబు మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా యూనియన్ అభివృద్ధికి కృషి చేద్దామన్నారు. యూనియన్ సమస్యలు పరిష్కారంతో పాటు యూనియన్ కు ప్రభుత్వం తరపున రావాల్సిన రాయితీలు, ఇళ్ల స్థలాలు కలిసికట్టుగా సాధించుకుందాం అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు కనుబుజ్జి సూర్య చంద్రం, పచారి వెంకటరమణ, కొల్లిపాటి మల్లేష్,గోకర కొండ సర్దార్, ఏగి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## 10న విజయవాడలో
# బీఎస్పీ కార్యకర్తల మహాసదస్సు

**లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలి**
**కరపత్రం ఆవిష్కరించిన బీఎస్పీ నాయకులు పట్నాల,ఆర్కే మల్లికల్**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఈనెల 10వ తేదీన విజయవాడ లో జరిగే బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) కార్యకర్తల మహా సదస్సును విజయవంతం చేయాలని బీఎస్పీ నాయకులు పిలుపునిచ్చారు.సదస్సు విజయవంతం చేయాలని కోరుతూ బీఎస్పీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, రాష్ట్ర కోఆర్డినేటర్ ఆర్కే మల్లికల్ జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా మంగళవారం రాజమండ్రిలో బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు పట్నాల విజయకుమార్,ఇతర నాయకుల సమక్షంలో మహా సదస్సు కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా పట్నాల విజయకుమార్ మాట్లాడుతూ బీఎస్పీ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా కందుల గౌతం కుమార్ నియమితులైన సందర్భంగా విజయవాడలో కార్యకర్తల మహాసదస్సు నిర్వహిస్తున్నామని,ముఖ్య అతిథిగా రాజ్యసభ సభ్యుడు, బీఎస్పీ నేషనల్ కోఆర్డినేటర్ రాంజీ గౌతమ్ హాజరవుతారని చెప్పారు.ఈ సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర కోఆర్డినేటర్ ఆర్కే మల్లికల్, రాష్ట్ర కోఆర్డినేటర్ చిత్రసేన,జిల్లా ఇన్చార్జి పటమట గణేశ్వరావు, జిల్లా ఇన్చార్జి అశోక్, రాజమండ్రి ఇన్చార్జి ఇసుకపట్ల రాంబాబు, మాట్లాడుతూ కార్యకర్తల మహా సదస్సును విజయవంతం చేయాలని కోరారు.
కార్య క్రమంలో బీఎస్పీ నాయకులు నేల్లి రమేష్,కొండపల్లి సూరిబాబు, న్యాయవాది వెంకట్రావు,కొంకి రమేష్, రాజానగరం అధ్యక్షుడు కొల్లాటి అబ్బులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాలు మారాయి కానీ
# కార్మికుల తలరాత మారట్లేదు




- అసెంబ్లీలో కార్మికులకు బడ్జెట్లోకేటాయింపు ఎక్కడ..?
- చేస్ పేరుతో వసూలు చేస్తున్న సొమ్ము ఎక్కడికి వెళ్తుంది..
- ఎలక్ట్రికల్ కార్మికుల సాదారణ సమావేశం
- శివరాత్రికి సహకరించిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు
- అధ్యక్షులు బొజ్జ రామకృష్ణ

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** గోదావరి ఎలక్ట్రికల్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం స్థానిక విక్రమహాల నందు ఎలక్ట్రికల్ సోదరుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధ్యక్షుడు బొజ్జ రామకృష్ణ మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా మాకు ఎంతగానో సహకరించి నటువంటి ఎలక్ట్రికల్ సోదరులకు ఎలక్ట్రికల్ వ్యాపారస్తులకు, ఫ్రెండ్ సర్కిల్, శ్రేయోభిలాషులకు అందరికి కూడా ప్రత్యేకమైన అభినందనలు తెలియ జేస్తున్నాం,అలాగే భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వపరంగా ఎటువంటి సదుపాయం కల్పించడం లేదు, కార్మికుల పేరు తో చెస్ వసూలు చేస్తున్న విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం, ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ కార్మికుడు తలరాతలు మారట్లేదు,గత ప్రభుత్వంలో భవన నిర్మాణ కార్మికులను అనేక ఇబ్బందులు పెడుతూ కార్మికుల శాపం మారింది, ఆ ప్రభుత్వం పూర్తిగా నిర్మాణ వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ వచ్చింది,అదే పరిస్థితి ఈ ప్రభుత్వంలో కూడా భవన నిర్మాణ కార్మికులను ఆదుకోలేని పక్షంలో వీరికి కూడా అదే గతి పడుతుందని,చెస్సు విధానంలో కార్మికుల పేరు చెప్పి కోట్ల రూపాయలు వసూలు చేస్తున్నటువంటి ఈ సొమ్ము అంతా ఎక్కడికి వెళుతుంది. తక్షణం కార్మికశాఖ మంత్రి ఏదైతే అసెంబ్లీలో మాట్లాడారో మరి అదేవిధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధ్యక్షుడు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కూడా వంద రోజుల్లో భవన నిర్మాణ కార్మికులకు న్యాయం చేస్తామని భరోసా ఇచ్చిన మహానుభావులు ఇంతవరకు కూడా ఏ విధంగా అసెంబ్లీ సమావేశాల్లో కూడా కార్మికులను ఉద్దేశించి బడ్జెట్లో గాని వారి ఏ విధంగానూ సహకరించలేని కారణంగా మరి రాబోయే రోజుల్లో అనేక ఉద్యమాలు చేస్తూ ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా లేబర్ డిపార్ట్మెంట్స్ ముట్టడి చేయాలని ఒక ఆలోచనతో ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు.సమావేశంలో యూనియన్ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## సీతానగరంలో జనసేన సన్నాహక ఆత్మీయ సమావేశం



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన తరువాత మొట్టమొదటిసారి గా జరుపుకునే జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకను మార్చి 14 తేదీన, పిఠాపురం (చిత్రాడ)లో భారీ బహిరంగ సభ ఓ ఉత్సవంలా జరిపించాలని అధినేత, ఉపముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ నిర్ణయించారు. ఆ ప్రతిష్టాత్మక భారీ బహిరంగ సభను విజయవంతం చేయడం కోసం రాజానగరం నియోజకవర్గం నుండి శాసనసభ్యులు బత్తుల బలరా మకృష్ణ ప్రత్యేకమైన ఏర్పాట్లు చేస్తున్నారు, అందులో భాగంగా ఈ రోజు సాయంత్రం 6 గంటల నుండి సీతానగరం మండలం, సీతానగరం గ్రామంలో గల జీవీకే కళ్యాణ మండపంలో జనసేన సన్నాహక ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని శాసనసభ్యులు బత్తుల బలరామ తెలియజేశారు. కావున జనసేన నాయకులు, జనసైనికులు, వీర మహిళలు, పవన్ కళ్యాణ్ అభిమానులు ప్రతి ఒక్కరూ ఈ జనసేన సన్నాహక ఆత్మీయ సమావేశం లో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.



## టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లాకు కాంట్రాక్టు లెక్చరర్స్ నేతలు విన్నపం

**మంగళగిరి,విశ్వం వాయిస్ న్యూస్:** ప్రభుత్వ కళాశాలల్లో పని చేస్తున్న కాంట్రాక్టు లెక్చరర్స్ సర్వీస్ రెగ్యులరైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని కోరుతూ టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు కి విన్నవించారు. ఈ మేరకు మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో కాంట్రాక్టు లెక్చరర్స్ 475 అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాణిక్యంగొర్ల,దాసరి ఉమాదేవి కలిసి వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ విద్యాశాఖా మంత్రి లోకేష్ దృష్టికి విషయం తీసుకెళ్లి న్యాయం జరిగేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## ఎమ్మెల్సీ ఎలక్షన్లో టిడిపి ఘన విజయం



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రాజవొమ్మంగి విశ్వం వాయిస్ న్యూస్ ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేషన్ కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసిన పేరా బత్తుల రాజశేఖర్ విజయం సాధించడంతో రాజవొమ్మంగి మండలంలో కూటమి సభ్యులు నాయకులు విజయోత్సవ సంబరాలు నిర్వహించారు ఏలూరు ఎమ్మెల్సీ వాటర్ లెక్కింపులో భారీ ఆదిక్యంతో పేరాబత్తుల రాజశేఖర్ గెలుపొందారు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజా పరిపాలన వల్లనే కూటమి అభ్యర్థులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపొందారని మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు తెలిపారు ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం సభ్యులు అలానే టిడిపి కార్యకర్తలు ముప్పన మోహన్ ముప్పన కేశవ జట్టు మధు లోవరాజు పెదిరెడ్ల సత్తిబాబు పల్లి నానాజీ టిడిపి అభిమానులు పాల్గొన్నారు



## 250 మంది విద్యార్థులకు పెన్నలు ఫైల్స్ పంపిణీ

### ఎస్ జె రావు మెమోరియల్ సొసైటీ

**విద్యార్థులు ఉన్నతమైన చదువులో చదవాలి ఉన్నతమైన స్థాయిలో ఉండాలి**



**రాజవొమ్మంగి విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రాజవొమ్మంగి మండలం లోని అన్ని గిరిజన సంక్షేమ ఆశ్రమ హై స్కూల్ లో చదువుతున్న పదవతరగతి విద్యార్థులకు ఎస్ జె రావు మెమోరియల్ సొసైటీ వారి తరుపున బోర్నగూడెం ఆశ్రమ స్కూల్ ఉపాధ్యాయుల ఎస్.వి కోటేశ్వరరావు విద్యార్థులకు పరీక్ష ల కొరకు పెన్నలు సర్టిఫికెట్స్ పెట్టుకోవడానికి ఫైల్స్ అందచేయడం జరిగింది అని కోటేశ్వరరావు తెలియచేసారు. 250 మంది విద్యార్థులకు ఇవ్వడం జరిగింది. అంతే కాకుండా విద్యార్థులకు ఎగ్జామ్స్ పై భయం. ఒత్తిడి లేకుండా మోటివేషనల్ క్లాస్ కూడా ఇచ్చినట్లు కోటేశ్వరరావు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో స్కూలు ఉపాధ్యాయులు పలువురు పాల్గొన్నారు.

### బిజెపి ఎటపాక మండల అధ్యక్షులుగా

## నలజాల శ్యాంప్రసాద్

**యువమోర్చ రాష్ట్ర నాయకులు మూడే సతీష్ అధ్యక్షతన ఎన్నిక హర్షం వ్యక్తం చేస్తున్న బిజెపి నాయకులు, కార్యకర్తలు**





**ఎటపాక , విశ్వం వాయిస్ న్యూస్ :**

భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్ష ఎన్నిక మంగళవారం జరిగింది. బిజెపి యువమోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మూడే సతీష్ కుమార్ నాయక్ అధ్యక్షతన నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శులు పేరాల రాజు, గుండుపూడి రమేష్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు ములకలపల్లి రామకృష్ణ, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు చింతా దుర్గారావు, సరియం శ్రీను, బుయ్యన సాయి, నల జాల శ్యామ్ ప్రసాద్ పేరును మండల అధ్యక్షు లుగా ప్రతిపాదించగా 21 బూత్ అధ్యక్షులు అందరూ ఏకగ్రీవంగా ఎటపాక మండల అధ్య క్షులుగా నలజాల శ్యాంప్రసాద్ ను ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా ఎన్నిక కాబడిన నలజాల శ్యాంప్రసాద్ ను నాయకులు, కార్యకర్తలు అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కత్తి సత్యం, బూత్ అధ్యక్షులు పి ప్రసా ద్, ఎం సురేంద్ర, కె అంజిబాబు, టి రాజశేఖర్, డి ముత్యాలరావు, కె కళ్యాణ్, పి రమేష్, ఎం విష్ణు, సోడే శేఖర్, మడకం వెంకటేష్, తుర్రం విజయ్, బి వంశీ, కాక సాగర్, కణితి కళ్యాణ్, జి నాగేంద్ర, పి దినేష్, రమేష్, నాగరాజు, శేఖర్, గద్దల నవీన్, నాంపల్లి రమేష్, తుర్రం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

### మాలమహానాడు భద్రాచలం మండల

## మహిళా అధ్యక్షురాలుగా తుమ్మల రాణి ఎన్నిక

**- జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లడి పాల్ రాజు ఆధ్వర్యంలో**



ఎటపాక / భద్రాచలం , విశ్వం వాయిస్ న్యూస్ : మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పూల రవీందర్ ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లడి పౌల్ రాజు, భద్రాచలం పట్టణ అధ్యక్షుడు దేగల శివ ఆధ్వర్యంలో పట్టణంలో మంగళవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో భద్రాచలం మండల మహిళా అధ్యక్షు రాలుగా తుమ్మల రాణిని, కార్యదర్శిగా కుందమల్ల సంధ్యను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఈ కార్యక్రమానికి అల్లాడి పౌల్ రాజు హాజరై మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పునర్ పరిశీలించాలని , దీనివల్ల మాలలకు ఎక్కువ అన్యాయం జరుగుతుందని అన్నారు. ఆనాడు మాలలు తిని తినక వారి పిల్లల్ని ఉన్నత చదువులు చదివించడం జరిగిందని, దీనికిగాను మాలలు ఎక్కువ ఫలాలు అందుకుంటున్నారని మాట్లాడటం అవాస్తవం అని, దానిని తాను తీవ్రంగా ఖండిస్తున్నానని చెప్పుకొచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ అధ్యక్షురాలు పుష్పలత, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు గంధం కల్పన, దేగల వెంకటమ్మ, తుమ్మల విజయ , బట్టు లక్ష్మి , అల్లాడి జయ, దేగల భారతి, గంజి సరోజిని, నిట్టా ఆదిలక్ష్మి, బట్టు జోష్న, జెట్టి సరోజిని, దొబ్బల కళావతి, మడకం పద్మ, దుప్పల దుర్గాభవాని, ఎర్రపోతుల నరసమ్మ, దాసరి సామ్రాజ్యం, బట్టు కుమార్, అల్లాడి వెంకటేశ్వర్లు, తుమ్మల కృష్ణ, కుందమల్ల రమేష్, పుట్టి శ్రీనివాసరావు, పినపాక నియోజక వర్గం ఇంచార్జ్ పిల్లి రవివర్మ , బూర్గంపాడు మండల అధ్యక్షులు పిల్లి లాలయ్య , తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీగా పేరాబత్తుల విజయం పట్ల హర్షం వ్యక్తం

### కూటమి ప్రభుత్వ పాలనకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు

### రంప నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల ఏసి బాచినేని శ్రీకాంత్






**ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ :** ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో మంగళవారం కూటమి బలపరిచిన అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం ఘన విజయం సాధించారు. పేరాబత్తుల తన సమీప ప్రత్యర్థి , పీడీఎఫ్ అభ్యర్థి దిడ్ల వీరరాఘవులుపై భారీ మెజారిటీతో గెలుపొందారు. ఈ విజయంపై రంపచోడవరం నియోజకవర్గ పరిధిలో కూటమి నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత జరిగిన అభివృద్ధి , నిరుద్యోగులకు కూటమి ప్రభుత్వం చేయబోయే మంచి పనులను వివరించడంలో సక్సెస్ అయ్యారు. దీంతో పేరాబత్తులను విజయం వరించింది. ఏలూరు సీఆర్ రెడ్డి కాలేజీలో సోమవారం ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది. బ్యాలెట్ పద్ధతి కావడం బరిలో 36 మంది అభ్యర్థులు ఉండటంతో లెక్కింపునకు కాస్త ఎక్కువ సమయమే పట్టింది. అయితే తొలి రౌండ్ నుంచి పేరాబత్తుల రాజశేఖరం ఆధిక్యంతో కొనసాగారు. పీడీఎఫ్ అభ్యర్థి దిడ్ల వీర రాఘవులు తొలుత పోటీ ఇచ్చినట్లు అనిపించినప్పటికీ ఆ తర్వాత దరిదాపుల్లోకి రాలేదు. పీడీఎఫ్ అభ్యర్థి దాదాపుగా 40 శాతం ఓట్లు సాధించగా మిగిలిన 34 మంది అభ్యర్థులు కనీసం నామమాత్రపు ఓట్లను సైతం సాధించలేకపోయారు. దాంతో తూర్పు ఏజెన్సీ ప్రాంతం చింతూరు డివిజన్ పరిధిలోని కూటమి నాయకులు , కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఘన విజయం సాధించిన పేరాబత్తుల రాజశేఖరంకు రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల ఏసి , ఐటిడిపి ఎటపాక మండల ఛాంపియన్ బాచినేని శ్రీకాంత్ పత్రికాముఖంగా అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ పాలనకు ప్రజలు బ్రహ్మరథం పట్టి మరోసారి తమ విశ్వాసాన్ని చాటారని నాయకులు బాచినేని శ్రీకాంత్ తన అభిప్రాయాన్ని మీడియాకు వెల్లడించారు. తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎన్నికల ఫలితాలలో అత్యధిక మెజార్టీతో గెలుపొందిన పేరాబత్తుల రాజశేఖర్ విజయానికి కారణమైన రంపచోడవరం నియోజకవర్గ పట్టబద్రుల ఓటర్లకు, 12 మంది బూత్ ఇన్చార్జిలు , 30 ఓటర్స్ పిఓసి వారియర్స్, మండల అధ్యక్షులకు, క్లస్టర్ ఇంచార్జిలు, బూత్ ఇంచార్జ్ లకు బాచినేని శ్రీకాంత్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

### పాఠశాలలకు వెళ్లే రహదారికి

## మరమ్మతులు చేపట్టండి



**అరకులోయ, విశ్వం వాయిస్ న్యూస్ :**

అరకులోయ మండలంలోని పద్మాపురం పంచాయతీ పరిధి గురుకుల కేంద్రీయ విద్యాలయం పాఠశాలలకు వెళ్లే రహదారికి మరమ్మతులు చేపట్టాలని గిరిజనులు డిమాండ్ చేస్తున్నారు. ఐదునెలల క్రితం కురిసిన వర్షాలకు రహదారి కోతకు గురై గొయ్యి ఏర్పడడం తో వాహనచోదకులకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని పలువురు గిరిజనులు కోరుతున్నారు.

## మార్చి 8న జాతీయ లోక్ అదాలత్

**పిడుగురాళ్ల, విశ్వం వాయిస్ న్యూస్ :**

రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, ఆంధ్రప్రదేశ్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, గుంటూరు వారి ఆదేశాల మేరకు మార్చి 8న రెండవ శనివారం మండల న్యాయ సేవాధికార సంస్థ పిడుగురాళ్ల వారి ఆధ్వర్యంలో స్థానిక సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లుగా గురజాల ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) పిడుగురాళ్ల మండల న్యాయ సేవాధికార సంస్థ పుల్ అడిషనల్ ఇంచార్జ్ - చైర్మన్ కం సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) నేడు ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున పిడుగురాళ్ల కోర్టు పరిధిలోని కక్షిదారులు ఈ జాతీయాలోక్ అదాలత్ నందు రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, ఎక్సైజ్ కేసులు, కుటుంబ తగాదాలు, ఫ్రీలిటికేషన్ కేసులు, (ముందస్తు వాద్యములును) తదితర కేసులు రాజీవ్ మార్గం ద్వారా పరిష్కరించుకోవచ్చునని తెలియజేశారు. ది.08-03-2025 రెండవ శనివారం న పిడుగురాళ్ల సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ జరుగును.

కావున కక్షిదారులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసు కోవలసినదిగా కోరడమైనది.



### ఎమ్మెల్సీగా పోటీ చేసే

## అవకాశం కల్పించాలి

**ముఖ్యమంత్రి చంద్రబాబుని కలిసిన బి.వి.రామ్**

**యువతకు ఉపాధి కల్పించాలనే తన తండ్రి స్వర్గీయ బి.వి.రామారావు ఆశయ సాధనకు కృషి**

**టిడిపి అధినేత మరియు ముఖ్యమంత్రి చంద్రబాబుకు బి.వి.రామ్ విజ్ఞప్తి**




**మంగళగిరి, విశ్వం వాయిస్ న్యూస్ :** టిడిపి అధినేత మరియు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం మంగళగిరిలో మంగళవారం మధ్యాహ్నం.. తెలుగుదేశం పార్టీ సభ్యుడు మరియు తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ కలుసుకున్నారు. చంద్రబాబుని శాల్వాతో బి.వి.రామ్ సత్కరించిరు. ఈ సందర్భంగా రామ్ మాట్లాడుతూ.. తనకు తెలుగుదేశం పార్టీ తరఫున ఎమ్మెల్సీ టికెట్ కేటాయిస్తే నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే విధంగా కృషి చేస్తానని.. ఆశాభావం వ్యక్తం చేశారు. ఒక వేళ ఎమ్మెల్సీ అవకాశం కాకపోయినా.. ఏదైనా నామినేటెడ్ చైర్మన్ పోస్ట్ కేటాయించాలని కోరారు. ఏది ఏమైనా తెలుగుశక్తి ఎప్పుడూ కూడా తెలుగుదేశం బాటలోనే పయనిస్తుందన్నారు. ఈ సందర్భంగా గత వైసిపి ప్రజా కంటక పాలనపై తాను ఏ విధంగా పోరాటం చేశానో వివరించారు. అనంతరం చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారని.. ఆయన ఎటువంటి బాధ్యతలు అప్పగించిన సమర్థవంతంగా నిర్వహిస్తానని రామ్ తెలిపారు. ఇదే అంశానికి సంబంధించి ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు.

**2014 నుంచి తెలుగుదేశం పార్టీలోనే..**

తాను మే 28, 2014లోనే గండిపేటలో నిర్వహించిన మహానాడులో టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు తనకు తెలుగు దేశం కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారన్నారు. ఆ సమయంలో తనతో పాటు గంటా శ్రీనివాసరావు కూడా వేదికపై ఉన్నారని గుర్తు చేసుకున్నారు. ఆనాటి నుంచి తెలుగుదేశం పార్టీ సభ్యుడుగా నిరంతరం పోరాటం కొనసాగిస్తూనే ఉన్నానని తెలిపారు. మరోవైపు తెలుగు శక్తి పేరుతో పరోక్షంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి కొనసాగించిన ప్రజా వ్యతిరేక పాలన పై ప్రజా స్వామ్యబద్ధంగా యుద్ధం చేశానన్నారు. ఈ క్రమంలోనే తొమ్మిది పాటలను విడుదల చేసి వైసిపి దుర్మార్గాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని తెలిపారు. ఈ తొమ్మిది పాటలలో ఆరు పాటలను చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఆవిష్కరించారన్నారు. మరో వైపు చంద్రబాబు నాయుడు అరెస్టు సమయంలో ఢిల్లీకి వెళ్లి రాష్ట్రపతికి, మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు చేసి జాతీయ స్థాయిలో గళం విప్పానని తెలిపారు. తెలుగు దేశం పార్టీ, చంద్రబాబు నాయుడు అభ్యున్నతికి వెనకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు. ఈ నేపథ్యంలో తను ఎమ్మెల్సీగా టికెట్ ఆశిస్తున్నానని తెలిపారు. గత నవంబర్లో తన తండ్రి బి.వి.రామారావు మృతి చెందిన తర్వాత ఎమ్మెల్సీగా పోటీ చేయాలని ఒక నిర్ణయానికి వచ్చానని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని తన తండ్రి ఆశయమని.. ఆయన ఆశయాన్ని తాను కొనసాగిస్తానని పేర్కొన్నారు. ఒకవేళ ఎమ్మెల్సీగా కాకపోయినా నామినేటెడ్ చైర్మన్ పోస్టు ద్వారా అయినా తన లక్ష్యాన్ని చేరుకుంటానని తెలిపారు.

**ఇద్దరు పెద నాన్నలు కేంద్ర మంత్రులుగా పనిచేసిన కుటుంబ నేపథ్యం**

తమ కుటుంబానికి రాజకీయ నేపథ్యం కొత్త కాదన్నారు. తమ ఇద్దరు పెదనాన్నలు కేంద్ర క్యాబినెట్లో సమర్థవంతంగా బాధ్యతలను నిర్వహించారన్నారు. ఒక పెదనాన్న ఎస్.బి.పి.బి.కే.పట్టాభి రామారావు, ఇందిరాగాంధీ క్యాబినెట్ లోనూ, మరో పెదనాన్న ఎస్.బి.పి.బి.కే.సత్యనారాయణ రావు, అటల్ బిహారి వాజ్ పేయ్ క్యాబినెట్లో వ్యవసాయ శాఖ మంత్రిగా పని చేశారన్నారు.

**ఒక్క కేసు కూడా లేకుండా పోరాటం చేసా..!**

గత వైసిపి కొనసాగించిన ప్రజా కంటక పాలనను ఎండగడుతూ తాను పోరాటం చేశానని.. వైయస్ జగన్ సొంత గడ్డ పులివెందులలోను జగన్ వైఖరిని బహిరంగంగానే విమర్శించానన్నారు. అయినప్పటికీ తనపై ఒక్క కేసు కూడా పెట్టేందుకు వైసిపి ప్రభుత్వానికి తాను అవకాశం ఇవ్వలేన్నారు.



# బికినీ బ్యూటీ సోనాల్ పర్ఫెక్ట్ లుక్

సోనాల్ చౌహాన్ పరిచయం అవసరం లేదు. బాలయ్య-బోయపాటి కాంబినేషన్ సినిమాల్లో నటించిన ఈ ముంబై బ్యూటీ కెరీర్ లో కొన్ని చెప్పుకోదగ్గ బ్లాక్ బస్టర్లను అందుకుంది. అయితే సక్సెస్ ఉన్నా ఈ భామకు ఏదీ కలిసి రాలేదు. ప్రభాస్ -ఆదిపురుష్ చిత్రంలో అతిథి పాత్రలో కనిపించిన ఈ బ్యూటీ బంగ్లాదేశ్ కి చెందిన ప్రముఖ పంపిణీదారుడు నిర్మిస్తున్న ఓ సైకలాజికల్ థ్రిల్లర్ మూవీలో ఛాన్స్ కల్పించాడు. థర్డ్ పేరుతో ఈ మూవీ డాలీవుడ్ (బంగ్లాదేశ్) లో విడుదల కావాల్సి ఉంది. అయితే దానికి సంబంధించిన సరైన అప్ డేట్ లేదు. సౌత్ లో అన్ని పరిశ్రమలతో సంబంధాలు ఉన్నా, హిందీ పరిశ్రమను సోనాల్ ఎప్పటికీ వదిలిపెట్టదు. తాజాగా సోనాల్ చౌహాన్ షేర్ చేసిన ఫోటోషూట్ ఒకటి అంతర్జాలంలో సునామీ స్పీడ్ తో దూసుకుపోతోంది. సోనాల్ మతిచెడే బికినీ ఫోటోషూట్ లో టోన్డ్ లుక్ తో ఆకట్టుకుంది. తన కళ్లకు అందమైన బ్లాక్ రేబాన్ ని ధరించి మోడ్రన్ టచ్ ఇచ్చింది. బికినీపై మెస్సీ స్లిప్ ఆన్ డ్రెస్ ధరించిన చౌహాన్ రకరకాల భంగిమల్లో ఫోజులిచ్చింది. సోనాల్ స్పెషల్ ఫోటోషూట్ వేగంగా యూత్ లోకి దూసుకెళుతోంది. వరుస ఫోటోషూట్లతో గ్యాప్ లెస్ గా సోనాల్ ప్రయత్నం చూసి, తిరిగి టాలీవుడ్ అవకాశాలు కల్పిస్తుందేమో చూడాలి.

## అనసూయ..
# ఏజ్ లెస్ బ్యూటీ!



టాలీవుడ్‌లో యాంకర్‌గా మొదలై, తన టాలెంట్‌తో స్టార్ హోస్ట్‌గా మారిన అమ్మడు అనసూయ భరద్వాజ్. రియాలిటీ షోలు, సినిమాలు, వెబ్‌సిరీస్‌లు అంటూ విభిన్నమైన ప్రాజెక్టులతో ఆకట్టుకుంటూ వస్తోంది. ఇదే క్రమంలో తాజాగా సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన తన ఫోటోలు గట్టిగానే వైరల్ అవుతున్నాయి. కొత్తగా ట్రై చేసిన అవుట్‌ఫిట్‌తో మరింత స్టైలిష్‌గా కనిపిస్తూ, ఫ్యాషన్ విషయంలో ట్రెండ్ సెట్టర్ అనిపించుకుంటోంది. పింక్ కలర్ వెస్ట్రన్ డ్రెస్‌లో అనసూయ రాజసంగా మెరిసిపోతూ, నెటిజన్లను ఆకట్టుకుంటోంది. ఈ డ్రెస్సింగ్‌కు మ్యాచింగ్‌గా చేసిన మేకప్, హెయిర్‌స్టైల్ ప్రత్యేక ఆకర్షణగా మారాయి. ఫోటోషూట్‌లో అనసూయ చూపించిన ఎక్స్‌ప్రెషన్స్ మరింత హైలైట్‌గా నిలిచాయి. ఆమె షేర్ చేసిన ఈ ఫోటోలపై నెటిజన్లు భారీగా స్పందిస్తూ, ఏజ్ లెస్ బ్యూటీ, అసలైన క్వీన్ అనసూయ.. అంటూ కామెంట్స్ చేస్తున్నారు. అనసూయ గ్లామర్, స్టైల్ విషయంలో ఎప్పటికప్పుడు కొత్త ఎక్స్పెరిమెంట్స్ చేస్తూ, ట్రెండ్ క్రియేట్ చేస్తుంటుంది. ఈ ఫోటోషూట్ కూడా అందులో భాగమే. ముఖ్యంగా సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే అనసూయ, తన స్టన్నింగ్ లుక్స్‌తో నెటిజన్లకు కనువిందు అందిస్తోంది. ఈ ఫోటోలు ట్రెండింగ్‌లో నిలుస్తుండటంతో, మరిన్ని అప్‌డేట్స్ కోసం అభిమానులు ఎదురు చూస్తున్నారు. కెరీర్ పరంగా అనసూయ ప్రస్తుతం సినిమాలు, వెబ్‌సిరీస్‌లు రెండింట్లోను బిజీగా ఉంది. ఇటీవల ఆమె నటించిన పుష్ప 2 లోని దాక్షాయణి క్యారెక్టర్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. అంతేకాదు, పలు క్రేజీ ప్రాజెక్టులు కూడా లైన్‌లో ఉన్నాయి.

సినీ వాయిస్ CINEMA


# ప్రియుడితో తమన్నా బ్రేకప్?



స్టార్ హీరోయిన్ తమన్నా భాటియా బాలీవుడ్ నటుడు విజయ్ వర్మ డేటింగ్ గురించి తెలిసిందే. ఏడాది కాలంగా ఈ జంట డేటింగ్ గురించి సోషల్ మీడియాల్లో ఆసక్తికర చర్చ సాగుతోంది. రేపో మాపో పెళ్లి చేసుకుంటారని కూడా అభిమానులు భావించారు. కానీ ఇంతలోనే ట్విస్టు. ఈ జంట విడిపోయారని మీడియాలో కథనాలొస్తున్నాయి. ఆ ఇద్దరూ తమ సోషల్ మీడియా ఖాతాల నుండి జంటగా ఉన్న ఫోటోలను తొలగించారు. దీనితో వారి సంబంధం అధికారికంగా ముగిసిందని అభిమానులు భావిస్తున్నారు. రెడ్డిట్ కథనం ప్రకారం... విజయ్ -తమన్నా కొన్ని వారాల క్రితం తమ రిలేషన్ షిప్‌ని ముగించారు.. కానీ స్నేహితులుగా ఉండాలని నిర్ణయించుకున్నారు. పరస్పరం ఒకరినొకరు గౌరవించుకుంటారు. ఈ ఇద్దరూ ప్రస్తుతం తమ కెరీర్‌లపై దృష్టి సారించారు. సినిమా షెడ్యూళ్లతో బిజీగా ఉన్నారు. విడిపోయిన విషయాన్ని బహిరంగంగా ప్రస్తావించలేదు. కానీ సోషల్ మీడియాలు బ్రేకప్ ని ధృవీకరిస్తున్నాయి. ప్రస్తుతానికి ఈ జంట విడిపోయినా మంచి స్నేహితులుగా ఉన్నారని, వారి మధ్య ఎటువంటి ద్వేషం లేదని కూడా కథనాలొస్తున్నాయి. స్నేహపూర్వక సంబంధాన్ని కొనసాగించాలని భావిస్తున్నారని, కెరీర్ పైనే పూర్తిగా ఫోకస్ చేస్తారని పింక్ విల్లా తన కథనంలో వెల్లడించింది. ఆ ఇద్దరూ ఎందుకు విడిపోవాలని అనుకున్నారు? అంటే... వారి బిజీ షెడ్యూల్ లు చిక్కులు తెచ్చి పెడుతున్నాయని, అంతకుమించి పెద్ద కారణం ఏదీ లేదని కూడా టాక్ వినిపిస్తోంది. 2023లో లస్ట్ స్టోరీస్ 2 విడుదలైన తర్వాత విజయ్- తమన్నా ప్రేమకథ బహిరంగమైంది. ఈ ప్రాజెక్ట్ లో ఈ అందమైన జంట కలిసి పనిచేశారు. ఇద్దరి మధ్యా రొమాన్స్ కుదిరింది. ఆ సమయంలో ఇద్దరి మధ్యా ప్రేమ మొదలైంది. రిలేషన్ షిప్ ని అనవసరమైన హంగామా లేకుండా సింపుల్ గా కొనసాగించారు. సంబంధాలు నిర్బంధంగా అనిపించకూ డదని తాను నమ్ముతున్నానని జంటగా కలిసి సంతోషంగా ఉంటే దాచడానికి ఏమీ లేదని విజయ్ ఒకసారి ఓ ఇంటర్వ్యూలో చెప్పాడు.

# కళ్లన్నీ ఆమెపైనే !

## క్రికెటర్ భార్య ప్యాంటు అతను వేసుకున్నాడని..!



సాధారణంగా అభిమానులు క్రికెట్ మ్యాచ్ చూడటానికి గ్రౌండ్‌కు వెళ్తుంటారు . కానీ ఇటీవల కాలంలో క్రికెట్ గురించి వివరించే యాంకర్స్‌ను కోసం కూడా అభిమానులు గ్రౌండ్‌కు వెళ్తున్నారు.అలా క్రికెట్ అభిమానులను అలరించే వారిలో మయంతి లంగర్ కూడా ఒకరు. మయంతి లంగర్...ఈ పేరు తెలియని ఇండియన్ క్రికెట్ అభిమాని ఉండరు. ముఖ్యంగా మయంతి లంగర్ కోసం గ్రౌండ్‌కు వెళ్లే వారు ఉన్నారని చెప్పడంలో ఎటువంటి అతిశేయోక్తి లేదు. క్రికెటర్లతో సమానంగా మయంతి లంగర్‌కు క్రేజ్ ఉంది. మన దేశంలో క్రికెట్ ఎంత ఫేమస్ అయిందో... మయంతి లంగర్ కూడా అంతే ఫేమస్ అయింది. ముఖ్యంగా ఐపీఎల్‌లో సమయంలో గ్రౌండ్‌లో తెగ సందడి చేస్తుంటుంది ఈ హాట్ యాంకర్. తన అందచందాలతో కుర్రాళ్ల మతిపోగొడుతుంటుంది. మయంతి కోసమే క్రికెట్ చూసేవాళ్లు కూడా ఉన్నారు. ఇండియన్ క్రికెటర్ స్టువర్ట్ బిన్నీని మయంతి లంగర్ ప్రేమ వివాహం చేసుకుంది. గర్భవతి కావడంతో రెండు సీజన్స్‌లో ఆమె కనిపించలేదు.దీంతో అభిమానులు తీవ్ర నిరాశకు గురైయ్యారు. కానీ 2023 సీజన్‌లో మయంతి లంగర్ తిరిగి గ్రౌండ్‌లో అడుగుపెట్టి అభిమానులను అలరించింది. తాజాగా జరుగుతున్న ఛాంపియన్స్ ట్రోఫీ - 2025లో కూడా మయంతి సందడి చేశారు. టాస్‌కు ముందు వచ్చిన ఆమె తనదైనశైలిలో మ్యాచ్ గురించి ప్రజంటేషన్ ఇచ్చారు.అయితే మయంతి లంగర్ డ్రెస్సింగ్ స్టైల్‌పై నెటిజన్‌లు విమర్శలు గుప్పిస్తున్నారు. ఆమె ప్యాంటు వేసుకోవడం మర్చిపోయిందని కొందరు కామెంట్స్ చేస్తుంటే, ఆమె ప్యాంటు సునీల్ గవాస్కర్ వేసుకున్నారంటూ మరి కొందరు కామెంట్స్ పెడుతున్నారు. ఏది ఏమైనప్పటికీ చాలాకాలం తర్వాత మయంతి గ్రౌండ్‌లో కనిపించడంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.మయంతి లంగర్ టీమిండియా ఆటగాడైన స్టువర్ట్ బెన్నీని 2012లో ప్రేమ వివాహం చేసుకున్నారు.

# నాడు సర్ఫరాజ్.. నేడు రోహిత్

## గావస్కర్ మోడలింగ్ కామెంట్స్ వైరల్



రెండు మూడేళ్ల కిందట.. దేశవాళీ సీజన్ లో యువ క్రికెటర్ సర్ఫరాజ్ ఖాన్ భారీగా పరుగులు సాధించాడు. కానీ, అతడిని టీమ్ ఇండియాకు మాత్రం ఎంపిక చేయలేదు.. కారణం ఏమిటా? అని ఆలోచిస్తే.. సర్ఫరాజ్ బరువు ఎక్కువగా ఉండడమేననే వ్యాఖ్యలు వినిపించాయి. ఇవి భారత బ్యాటింగ్ దిగ్గజం సునీల్ గావస్కర్ కు తీవ్ర ఆగ్రహం తెప్పించాయి. “మీకు స్లిమ్ పర్సనాలిటీలు కావాలంటే మోడలింగ్ కు వెళ్లండి.. క్రికెట్ కు ఎందుకు?” అని మండిపడ్డాడు.ల తాజాగా టీమ్ ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ లావుగా ఉన్నాడని.. ఫిట్ నెస్ లేదని కాంగ్రెస్ జాతీయ ప్రతినిధి షమా మొహమ్మద్ పెట్టిన పోస్టు కూడా తీవ్ర వివాదాస్పదం అయిన సంగతి తెలిసిందే. బీజేపీతో పాటు నేరుగా బీసీసీఐ కూడా స్పందించి షమా.. క్షమించరాని వ్యాఖ్యలు చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇక సొంత పార్టీ కాంగ్రెస్ కూడా అండగా నిలవకపోయేసరికి షమా తన పోస్ట్ ను డిలీట్ కొట్టారు. ఇక తాజాగా గావస్కర్ సైతం తనదైన శైలిలో స్పందించారు. భారత క్రికెట్ బాగోగులే తప్ప.. ఇతర అంశాలు ఏవైనా సరే స్పందించని గావస్కర్ ఇప్పుడు షమా వ్యాఖలపై మాత్రం ఆగలేకపోయారు. అప్పట్లో సర్ఫరాజ్ ను వెనకేసుకొచ్చినట్లే.. ఇప్పుడు రోహిత్ ను సైతం గావస్కర్ సమర్థించారు. క్రికెట్ కు నాజూకు ఆకృతి ఒక్కటే అవసరం లేదని, నాణ్యమైన ఆట కావాలని పేర్కొన్నారు. స్లిమ్ గా ఉండేవాళ్లే కావాలనుకుంటే ఫ్యాషన్ షోలకు వెళ్లాలని చురకేశారు. క్రికెట్ లో బ్యాట్స్ మన్ పరుగులు చేయడమే కీలకమని.. మిగతావన్నీ ఆ తర్వాతేనని అన్నారు. తనను తాను ఉదాహరణగా చూపుకొంటూ.. పరుగ పందెంలో రెండు రౌండ్లు కూడా పరిగెత్తలేనని.. క్రీజులో పాతుకుపోయి బ్యాటింగ్ చేయమంటే రోజంతా ఆడతానని అన్నారు. కాబట్టి క్రికెట్‌లో నాజూకుతనానికి చోటే లేదని.. ఆటను ఎంత బాగా ఆడగలరనేదే ముఖ్యమని గావస్కర్ అన్నారు. సర్ఫరాజ్ కూడా ఇలానే చాలాసార్లు కొందరితో మాటలు పడ్డాడని.. న్యూజిలాండ్ పై టెస్టులో 150 పరుగుల భారీ సెంచరీ చేశాడని గుర్తుచేశారు. వరుసగా హాఫ్ సెంచరీలూ బాదాడని.. అలాంటప్పుడు సర్ఫరాజ్ శరీరం బరువుతో సమస్య ఏముంటుంది? అని మానసికంగా ఎంత బలంగా ఉన్నామనేది ముఖ్యం అని గావస్కర్ విశ్లేషించారు.



# ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌కు టీమిండియా

ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఆస్ట్రేలియాతో జరిగిన తొలి సెమీ ఫైనల్‌లో టీమిండియా ఘన విజయం సాధించింది. నాలుగు వికెట్ల తేడాతో భారత జట్టు విజయాన్ని అందుకుంది. తద్వారా ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో ఫైనల్‌కు చేరిన తొలి జట్టుగా టీమిండియా నిలిచింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేపట్టిన 264 పరుగులకు ఆలౌట్ అయింది. స్మిత్ 73,అలెక్స్ క్యారీ 61,ట్రావిస్ హెడ్ 39 పరుగులు చేశారు.265 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత జట్టుకు ఆదిలోనే బిగ్ షాక్ తగిలింది. రోహిత్ శర్మ,శుభ్‌మన్ గిల్ వికెట్లను టీమిండియా త్వరగానే కోల్పోయింది.దీంతో ఇండియా జట్టు విజయం సాధిస్తుందా అనే అనుమానం అభిమానుల్లో మొదలైంది. ఇటువంటి సమయంలో క్రీజ్‌లోకి వచ్చిన విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్ జట్టును విజయం వైపు నడిపించారు.సింగిల్స్ తీస్తూ ఆసీస్ జట్టుపై ఒత్తిడి పెంచారు. ఈ క్రమంలోనే కోహ్లీ అర్థ సెంచరీ పూర్తి చేసుకున్నాడు.అర్థ సెంచరీ దగ్గరకు వచ్చిన శ్రేయాస్ అయ్యర్ 45 పరుగుల వద్ద అవుట్ అయ్యాడు. సెంచరీ సాధిస్తాడని అనుకున్న కోహ్లీ 84 పరుగుల వద్ద జంపా బౌలింగ్‌లో అవుట్ అయ్యాడు. చివర్లో పాండ్యా మెరుపు ఇన్నింగ్స్‌తో జట్టును విజయపథం నడిపించాడు.మిగిలిన తతంగాన్ని కేఎల్ రాహుల్, జడేజా పూర్తి చేశారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు కోహ్లీకి దక్కింది. బుధవారం జరిగే రెండో సెమీ ఫైనల్‌లో న్యూజిలాండ్-సౌతాఫ్రికా జట్లు తలపడనున్నాయి. ఇక్కడ విజయం సాధించిన జట్టుతో టీమిండియా ఫైనల్‌లో తలపడనుంది.






VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com